RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

తెలంగాణ తల్లి

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

## మత విద్వేషాలు రెచ్చగొట్టి ఓటు శాతం తగ్గించినా సరే ఆరు సీట్లు గెలిచాం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** 80 శాతం మున్సిపాలిటీలు కాంగ్రెస్ సొంతం చేసుకుంది: మహేశ్ కుమార్ గౌడ్. కుల మత విద్వేషాలు రెచ్చగొట్టి నిజామాబాద్‌లో ఓటు శాతం తగ్గించినా ఎంఐఎం మీద పోటీ చేసి ఆరు సీట్లు గెలిచాం. నిజామాబాద్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఎంఐఎం సహకారం తీసుకున్నాం. పేద స్థాయి నుంచి వచ్చిన ఉమా రాణి మేయర్ పీఠం అధిరోహించడం కాంగ్రెస్ వల్లే సాధ్యమైంది. **- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :292 మంగళవారం ఫిబ్రవరి 17, 2026, పేజీలు -20 వెల :5/-

# నల్గొండను దేశం గర్వించేలా తీర్చిదిద్దడమే నా లక్ష్యం



- నల్గొండ మేయర్, డిప్యూటీ మేయర్లకు కోమటిరెడ్డి అభినందనలు
- తన మనసు గర్వంతో నిండిపోయిందని వ్యాఖ్య
- ఓడిపోయిన డివిజన్లలో కూడా అభివృద్ధిని కొనసాగిస్తామన్న మంత్రి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పీఠాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ లను ఈరోజు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ... నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు తన జీవిత కల అని భావోద్వేగంతో చెప్పుకొచ్చారు. నూతన మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, -మిగతా2లో

# రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త

వరి బోనస్ బకాయిలను విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం

పెండింగ్‌లో ఉన్న రూ.514.36 కోట్ల బోనస్ నిధులు విడుదల

ఇప్పటి వరకు రూ.1,939.58 కోట్ల బోనస్ నిధులు చెల్లింపు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్తను అందించింది. వరి బోనస్ బకాయి నిధులను విడుదల చేసింది. పెండింగ్‌లో ఉన్న రూ.514.36 కోట్ల బోనస్ నిధులను విడుదల చేసింది. దీంతో 2.17 లక్షల రైతులకు ప్రయోజనం చేకూరనుంది. వరి రైతులకు సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ బోనస్ ద్వారా 2025-26లో ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన రెండు లక్షల మందికి పైగా రైతులకు ప్రయోజనం కలగనుంది -2లో

# ఐటీ కారిడార్ ట్రాఫిక్‌కు చెక్..

- -ట్రిపుల్ ఐటీ జంక్షన్ వద్ద రెండు ఫ్లైఓవర్లు, ఒక అండర్‌పాస్ నిర్మాణం
- -రూ. 800 కోట్ల అంచనాతో జీహెచ్ఎంసీ పనులు
- -సిగ్నల్ ఫ్రీ కారిడార్‌గా మార్చి ప్రయాణ సమయం తగ్గించడమే లక్ష్యం
- -2028 మే నాటికి ప్రాజెక్టును పూర్తి చేయాలని నిర్ణయం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** నగరంలోని ఐటీ కారిడార్‌లో వాహనదారులకు నిత్యం నరకం చూపిస్తున్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి జీహెచ్ఎంసీ శ్రీకారం చుట్టింది. గచ్చిబౌలి ట్రిపుల్ ఐటీ జంక్షన్‌ను సిగ్నల్ ఫ్రీ కారిడార్‌గా 2

# 78 ఏళ్ల పరుగుల రాణి...

## రామసుబ్బమ్మపై సజ్జనార్ ప్రశంసలు

- -నెల్లూరు జిల్లా కావలికి చెందిన 78 ఏళ్ల అథ్లెట్ రామసుబ్బమ్మపై సజ్జనార్ ప్రశంసలు
- -వివిధ పోటీల్లో ఇప్పటికే 12 బంగారు పతకాలు సాధించిన వృద్ధురాలు
- -ఆమె సంకల్పం యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడిన హైదరాబాద్ సీపీ
- -చెడు వ్యసనాలకు బానిసవుతున్న యువతకు చురకలు అంటించిన సజ్జనార్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** 78 ఏళ్ల వయసులోనూ పరుగుల పోటీల్లో రాణిస్తూ పతకాలు సాధిస్తున్న ఓ వృద్ధురాలిపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ప్రశంసల వర్షం కురిపించారు. పట్టుదలకు వయసు అడ్డంకి కాదని నిరూపిస్తున్న ఆమె, నేటి యువతకు గొప్ప స్ఫూర్తి -మిగతా2లో

# కాంగ్రెస్ కుట్రలు చేసింది



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రజల తీర్పును పక్కనబెట్టి కాంగ్రెస్ కుట్రలకు పాల్పడిందని ఆయన ఆరోపించారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక విషయంలో అధికారాన్ని దుర్వినియోగం చేసి బీజేపీకి మేయర్ పదవి రాకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేశారని మండిపడ్డారు. బీజేపీ బలపడుతున్నందుకే కాంగ్రెస్ భయపడుతోందని అన్నారు. ప్రజల్లో బీజేపీకి పెరుగుతున్న ఆదరణను కాంగ్రెస్ తట్టుకోలేకపోతోందని అన్నారు. -మిగతా2లో

# సిరిసిల్ల లో సంచలనం వరుసగా రెండోసారి మున్సిపల్ చైర్ పర్సన్ గా జిందం కళా చక్రపాణి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్‌గా వరుసగా రెండోసారి జిందం కళా చక్రపాణి ఎన్నిక కావడం పట్టణ రాజకీయాల్లో చారిత్రాత్మక ఘట్టంగా నిలిచింది. ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్న నాయకత్వానికి ఇది నిదర్శనమని స్థానికులు పేర్కొంటున్నారు. అభివృద్ధి -మిగతా2లో



# పంజాగుట్టలో నగల దుకాణంలో రూ.1 కోటి విలువైన బంగారం చోరీ

జోయ్ అలుక్కాస్ నగల దుకాణంలో బంగారం చోరీ

అనుమానం రాకుండా రోజూ కొన్ని నగలు దొంగిలించిన ఉద్యోగి

విలువైన ఆభరణాలు కనిపించకపోవడంతో పోలీసులను ఆశ్రయించిన యాజమాన్యం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** హైదరాబాద్‌లో ఒక బంగారం దుకాణంలో భారీ దోపిడీ జరిగింది. దుకాణంలో పని చేసే ఉద్యోగి రూ. 1 కోటి విలువ చేసే ఆభరణాలను దొంగిలించాడు. ఎవరికీ అనుమానం రాకుండా రోజూ కొన్ని -మిగతా2లో

# పదవులపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

- -పదవులు శాశ్వతం కాదన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- -తనకు నియోజకవర్గ అభివృద్ధి ముఖ్యమన్న రాజగోపాల్ రెడ్డి
- -తనకు పదవులు ఇవ్వకపోయినా పర్వాలేదని వ్యాఖ్య

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పదవులు శాశ్వతం కాదని, తన నియోజకవర్గం అభివృద్ధి తనకు ముఖ్యమని ఆయన అన్నారు. తనకు పదవులు ఇవ్వకపోయినా పర్వాలేదని 2





2

## తెలంగాణ జాగృతిలో చేరిన మాజీ ఎమ్మెల్యే కుమారుడు, కోడలు

తెలంగాణ జాగృతిలో చేరిన కావేటి సమ్మయ్య కుమారుడు

శాలువా కప్పి జాగృతిలోకి ఆహ్వానించిన కవిత

కొమురంభీమ్ జిల్లాలో బలం చేకూరిందన్న కవిత

# ఆగని ఇజ్రాయిల్ రక్తదాహం

గాజాలో పది మంది పాలస్తీనియన్లు మృతి

దక్షిణ లెబనాన్ పైనా దాడి


**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** గాజాపై ఇజ్రాయిల్ అమానవీయ, దారుణ దాడులు ఆగడం లేదు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ కఠిన చర్యలకు దిగుతోంది. ఇజ్రాయిల్ దళాలు చేపట్టిన -మిగతా2లో



# ఇరాన్‌పై యూఎస్ మరింత ఒత్తిడి!

చైనాకు చమురు ఎగుమతులు కుదించాలి

ట్రంప్-నెతన్యాహు నిర్ణయం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహులు వైట్‌హౌస్‌లో జరిగిన భేటీలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇరాన్‌పై 'గరిష్ఠ ఒత్తిడి' (మ్యాగ్జిమమ్ ప్రెషర్) విధానాన్ని మరింత కఠినతరం చేయాలని 2

## రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త

**-మొదటి పేజీ తరువాయి:** రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్తను అందించింది. వరి బోనస్ బకాయి నిధులను విడుదల చేసింది. పెండింగ్‌లో ఉన్న రూ.514.36 కోట్ల బోనస్ నిధులను విడుదల చేసింది. దీంతో 2.17 లక్షల రైతులకు ప్రయోజనం చేకూరనుంది. వరి రైతులకు సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ బోనస్ ద్వారా 2025-26లో ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన రెండు లక్షల మందికి పైగా రైతులకు ప్రయోజనం కలగనుంది. వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చడం, సాగును ప్రోత్సహించడానికి ప్రభుత్వం వరి క్వింటాల్‌పై రూ.500 బోనస్ ఇస్తున్న విషయం తెలిసిందే. కనీస మద్దతు ధరకు ఈ రూ.500 అదనం. బకాయిల చెల్లింపుతో రైతులకు ఆర్థిక ఉపశమనం లభిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

## కాంగ్రెస్ కుట్రలు చేసింది

**-మొదటి పేజీ తరువాయి:** కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రజల తీర్పును పక్కనబెట్టి కాంగ్రెస్ కుట్రలకు పాల్పడిందని ఆయన ఆరోపించారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక విషయంలో అధికారాన్ని దుర్వినియోగం చేసి బీజేపీకి మేయర్ పదవి రాకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేశారని మండిపడ్డారు. బీజేపీ బలపడుతున్నందుకే కాంగ్రెస్ భయపడుతోందని అన్నారు. ప్రజల్లో బీజేపీకి పెరుగుతున్న ఆదరణను కాంగ్రెస్ తట్టుకోలేకపోతోందని అన్నారు. తాను ప్రధాని నరేంద్ర మోదీకి మాటిచ్చానని, కరీంనగర్‌లో బీజేపీని గెలిపించి తన హామీని నిలబెట్టుకున్నానని తెలిపారు. కరీంనగర్ ప్రజలు ఎప్పటికీ బీజేపీతోనే ఉంటారని, భవిష్యత్తులో కూడా పార్టీ విజయాలను కొనసాగిస్తుందని బండి సంజయ్ పేర్కొన్నారు. కాగా, కరీంనగర్ కార్పొరేషన్‌ను బీజేపీ దక్కించుకుంది. 34 మంది కార్పొరేటర్ల మద్దతుతో ఆ పార్టీ నేత కొలగాని శ్రీనివాస్ మేయర్‌గా ఎన్నికయ్యారు. డిప్యూటీ మేయర్‌గా కూడా అదే పార్టీకి చెందిన సునీల్‌రావు అనే వ్యక్తి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి అధికారికంగా ఈ విషయాన్ని వెల్లడించారు. మేయర్ పదవిని సాధించేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కీలక పాత్ర పోషించారు.

## పంజాగుట్టలో నగల దుకాణంలో రూ.1 కోటి విలువైన బంగారం చోరీ

**-మొదటి పేజీ తరువాయి:** హైదరాబాద్‌లో ఒక బంగారం దుకాణంలో భారీ దోపిడీ జరిగింది. దుకాణంలో పని చేసే ఉద్యోగి రూ.1 కోటి విలువ చేసే ఆభరణాలను దొంగిలించాడు. ఎవరికీ అనుమానం రాకుండా రోజూ కొన్ని ఆభరణాలను దొంగిలించాడు. పంజాగుట్టలోని జోయ్ అలుక్కాస్ నగల దుకాణంలో పని చేసే ఉద్యోగి అజిత్ ఈ దొంగతనానికి పాల్పడ్డట్టు వెల్లడైంది. విలువైన ఆభరణాలు కనిపించకపోవడంతో యాజమాన్యం పంజాగుట్ట పోలీసులను ఆశ్రయించింది. ఆభరణాలను ఎత్తుకువెళ్లిన ఉద్యోగిని గుర్తించి యాజమాన్యం పిర్యాదు చేసింది. పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. నిందితుడికి ఎవరైనా సహాయం చేశారా? లేక అతడు సొంతంగా చేశాడా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

## పదవులపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

**-మొదటి పేజీ తరువాయి:** మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పదవులు శాశ్వతం కాదని, తన నియోజకవర్గం అభివృద్ధి తనకు ముఖ్యమని ఆయన అన్నారు. తనకు పదవులు ఇవ్వకపోయినా పర్వాలేదని మునుగోడు నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తే చాలని అన్నారు. కాగా, రాజగోపాల్ రెడ్డి ఇటీవలి వరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకున్న విషయం తెలిసిందే. తనకు మంత్రి పదవి ఇవ్వాలని, ఆ హామీతోనే తాను పార్టీలోకి వచ్చానని ఆయన ఇటీవల వెల్లడించారు. తనకు మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని లేదంటే ముఖ్యమంత్రి పదవి కోసం ప్రయత్నిస్తానని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మళ్లీ అడగబోనని, కానీ తనకూ ఒకరోజు వస్తుందని, ఆ రోజు లాక్కుంటానని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి ఒక్కరే కష్టపడితే కాంగ్రెస్ అధికారంలోకి రాలేదని, పార్టీలోని వారంతా శ్రమించారని అన్నారు. హాఅయితే, మున్సిపల్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి

## ఇరాన్‌పై యూఎస్ మరింత ఒత్తిడి

**-మొదటి పేజీ తరువాయి:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహులు వైట్‌హౌస్‌లో జరిగిన భేటీలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇరాన్‌పై 'గరిష్ఠ ఒత్తిడి' (మ్యాగ్జిమమ్ ప్రెషర్) విధానాన్ని మరింత కఠినతరం చేయాలని ఇరువురు నేతలు అంగీకరించినట్టు నివేదికల సమాచారం. ముఖ్యంగా ఇరాన్ నుంచి చైనాకు జరిగే చమురు ఎగుమతులను తగ్గించే దిశగా అమెరికా పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఇరాన్ చమురు విక్రయాలపై, ముఖ్యంగా చైనాకు వెళ్లే సరఫరాలపై పూర్తి శక్తితో ఒత్తిడి తీసుకురావాలని ఇరువురు నేతలు అంగీకరించారని అమెరికా అధికారులు వివరించారు. ప్రస్తుతం ఇరాన్ నుంచి చమురు ఎగుమతుల్లో 80 శాతానికి పైగా చైనా వాటా ఉన్నది. ఈ వాణిజ్యం తగ్గితే.. ఇరాన్‌కు వచ్చే చమురు ఆదాయం గణనీయంగా పడిపోతుంది. దీంతో ఇరాన్‌పై పైచేయి సాధించే చర్యల్లో భాగంగానే అమెరికా- ఇజ్రాయిల్ అధినేతలు ఇలాంటి నిర్ణయం తీసుకున్నారని అంతర్జాతీయ నిపుణులు భావిస్తున్నారు.

## కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16, తెలంగాణ పత్రిక**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు, తెలంగాణ రాష్ట్ర సాధకులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు సందర్భంగా మన గ్రామంలో హనుమాన్ టెంపుల్ వద్ద మొక్కలు నాటి కేక్ కటింగ్ చేయడం జరుగుతుంది.కావున, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, ముఖ్య నాయకులు అందరూ ఉదయం 9 గంటలకు హనుమాన్ టెంపుల్ వద్దకు రాగలరని మనస్ఫూర్తిగా కోరుతున్నాము.

## నల్గొండను దేశం గర్వించేలా తీర్చిదిద్దడమే నా లక్ష్యం

**-మొదటి పేజీ తరువాయి:** నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పీఠాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ లను ఈరోజు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ... నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు తన జీవిత కల అని భావోద్వేగంతో చెప్పుకొచ్చారు. నూతన మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లకు ఆయన అభినందనలు తెలిపారు. నల్గొండ తన జన్మభూమి అని కోమటిరెడ్డి అన్నారు. నల్గొండలోని ప్రతి గల్లీ తన గుండెచప్పుడు అని చెప్పారు. ఈరోజు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ప్రమాణస్వీకారం చేస్తుంటే... తన మనసు ఎంతో గర్వంతో నిండిపోయిందని అన్నారు. నల్గొండను దేశం గర్వించేలా క్లీన్ అండ్ గ్రీన్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని చెప్పారు. "రాజకీయాలకు తావు లేకుండా, మేము ఓడిపోయిన డివిజన్లలో కూడా అభివృద్ధిని కొనసాగిస్తాం. ప్రతి పేదవాడి ఇంటికి సంక్షేమం, ప్రతి వీధికి ఆధునిక వసతులు చేరేలా చూడడమే నా బాధ్యత" అని మంత్రి ప్రకటించారు. "నాటి ఫ్లోరోసిస్ వ్యతిరేక పోరాటం నుంచి నేటి స్మార్ట్ సిటీ నిర్మాణం వరకు... మీ కోమటిరెడ్డి ఎప్పుడూ మీ తోడుగానే ఉంటాడు. మనందరం కలిసి నవ నల్గొండను నిర్మిద్దాం" అని పిలుపునిచ్చారు.

## ఐటీ కారిడార్ ట్రాఫిక్‌కు చెక్..

**-మొదటి పేజీ తరువాయి:** నగరంలోని ఐటీ కారిడార్‌లో వాహనదారులకు నిత్యం నరకం చూపిస్తున్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి జీహెచ్ఎంసీ శ్రీకారం చుట్టింది. గచ్చిబౌలి ట్రిపుల్ ఐటీ జంక్షన్‌ను సిగ్నల్ ఫ్రీ కారిడార్‌గా మార్చేందుకు బహుళస్థాయి ఫ్లైఓవర్ల నిర్మాణ పనులను వేగవంతం చేసింది. ఈ ప్రాజెక్టులో భాగంగా రెండు ఫ్లైఓవర్లు, ఒక అండర్‌పాస్‌ను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం పిల్లర్ల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ట్రిపుల్ ఐటీ, ఖాజాగూడ, విప్రో జంక్షన్లలో ట్రాఫిక్ రద్దీని శాశ్వతంగా తగ్గించేందుకు జీహెచ్ఎంసీ సుమారు రూ. 800 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టును చేపట్టింది. ఇందులో భాగంగా ట్రిపుల్ ఐటీ జంక్షన్ వద్ద ఐఎస్‌బీ నుంచి డీఎల్ఎఫ్ వరకు నాలుగు లేన్ల ఫ్లైఓవర్, ముంబై హైవే నుంచి డీఎల్ఎఫ్ వైపు రెండు లేన్ల వన్‌వే ఫ్లైఓవర్, ఇందిరా నగర్ నుంచి హెచ్‌సీయూ వరకు ఒక అండర్‌పాస్‌ను నిర్మించనున్నారు. ఐటీ కారిడార్‌లో ఉదయం, సాయంత్రం వేళల్లో తీవ్రమైన ట్రాఫిక్ జామ్‌లతో ఉద్యోగులు గంటల తరబడి రోడ్లపైనే వేచి ఉండాల్సి వస్తోంది. గత వర్షాకాలంలో ఈ సమస్య మరింత తీవ్రమైంది. "ఈ నిర్మాణం పూర్తయితే ప్రయాణికులు ఒక్క సిగ్నల్ వద్ద కూడా ఆగకుండా గమ్యస్థానాలకు చేరుకోవచ్చు. ఇది ప్రయాణ సమయాన్ని తగ్గించడమే కాకుండా, ఇంధనాన్ని కూడా గణనీయంగా ఆదా చేస్తుంది" అని జీహెచ్ఎంసీ అధికారి ఒకరు తెలిపారు. 2028 మే నాటికి ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ నిర్మాణం పూర్తయితే కోకాపేట నియోపొలిస్‌కు కూడా రవాణా సులభతరం అవుతుంది. పాత ముంబై హైవేపై ప్రయాణం కూడా సాఫీగా మారనుండటంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## 78 ఏళ్ల పరుగుల రాణి... రామసుబ్బమ్మపై సజ్జనార్ ప్రశంసలు

**-మొదటి పేజీ తరువాయి:** 78 ఏళ్ల వయసులోనూ పరుగుల పోటీల్లో రాణిస్తూ పతకాలు సాధిస్తున్న ఓ వృద్ధురాలిపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ప్రశంసల వర్షం కురిపించారు. పట్టుదలకు వయసు అడ్డంకి కాదని నిరూపిస్తున్న ఆమె, నేటి యువతకు గొప్ప స్ఫూర్తి అని ఆయన కొనియాడారు. 'రాకింగ్ రామసుబ్బమ్మ' అంటూ ఓ పత్రికలో వచ్చిన కథనం క్లిప్పింగ్ ను కూడా సజ్జనార్ సోషల్ మీడియాలో పంచుకున్నారు. నెల్లూరు జిల్లా కావలికి చెందిన 78 ఏళ్ల రామసుబ్బమ్మ, గతంలో పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికురాలిగా పనిచేశారు. ప్రస్తుతం ఇళ్లలో పనులు చేసుకుంటూనే అథ్లెటిక్స్‌లో రాణిస్తున్నారు. ట్రాక్‌పై చిరుతలా పరుగెడుతూ ఇప్పటివరకు 12 బంగారు పతకాలను గెలుచుకున్నారు. త్వరలో అంతర్జాతీయ వేదికపై దేశం తరపున పోటీ పడేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో రామసుబ్బమ్మ సంకల్ప బలాన్ని ప్రస్తావిస్తూ సజ్జనార్ ఓ సందేశాన్ని విడుదల చేశారు. "వార్ధక్యం శరీరానికే కానీ, సంకల్పానికి కాదు" అని రామసుబ్బమ్మను చూస్తే అనిపిస్తుందని అన్నారు. 78 ఏళ్ల వయసులో ఆమె పతకాల వేటలో ఉంటే, కొందరు యువత చిన్న వయసులోనే బద్ధకానికి బానిసలై, స్మార్ట్‌ఫోన్ల మాయలో పడి భవిష్యత్తును పాడుచేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి, మద్యం వంటి వ్యసనాల్లో చిక్కుకొని జీవితాలను నాశనం చేసుకోవద్దని యువతకు హితవు పలికారు. రామసుబ్బమ్మ అడుగుజాడల్లో నడిచి, శ్రమను నమ్ముకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన పిలుపునిచ్చారు. "సలాం రామసుబ్బమ్మ గారు, మీ పట్టుదలే అందరికీ స్ఫూర్తిదాయకం" అంటూ ఆయన తన సందేశాన్ని ముగించారు.

## సిరిసిల్ల లో సంచలనం వరుసగా రెండోసారి మున్సిపల్ చైర్ పర్సన్ గా జిందం కళా చక్రపాణి

**-మొదటి పేజీ తరువాయి:** సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్‌గా వరుసగా రెండోసారి జిందం కళా చక్రపాణి ఎన్నిక కావడం పట్టణ రాజకీయాల్లో చారిత్రాత్మక ఘట్టంగా నిలిచింది. ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్న నాయకత్వానికి ఇది నిదర్శనమని స్థానికులు పేర్కొంటున్నారు. అభివృద్ధి పనుల్లో వేగం పెంచి, ప్రతి వార్డులో సమగ్ర అభివృద్ధి తీసుకురావడమే లక్ష్యమని చైర్మన్ స్పష్టం చేశారు. ఇక మున్సిపల్ వైస్ చైర్మన్‌గా గార్ల సందీప్ బాధ్యతలు స్వీకరించడం ద్వారా మున్సిపల్ పాలనకు మరింత బలం చేకూరనుంది. చైర్మన్ -- వైస్ చైర్మన్ సమన్వయంతో పట్టణ అభివృద్ధి, పారిశుధ్యం, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు, తాగునీటి వంటి మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం, పారదర్శకత, ప్రజలకు అందుబాటులో ఉండే పాలన అందిస్తామని కొత్త మున్సిపల్ పాలకవర్గం హామీ ఇచ్చింది. సిరిసిల్లను రాష్ట్రంలో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే దిశగా చర్యలు చేపట్టనున్నట్లు నాయకులు తెలిపారు.

## తెలంగాణ జాగృతిలో చేరిన మాజీ ఎమ్మెల్యే కుమారుడు, కోడలు

**-మొదటి పేజీ తరువాయి:** బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే, దివంగత నేత కావేటి సమ్మయ్య కుమారుడు కావేటి మనోహర్ కుమార్ తెలంగాణ జాగృతిలో చేరారు. తన అనుచరులతో కలిసి హైదరాబాద్‌లోని కవిత నివాసంలో మనోహర్ కుమార్ దంపతులు తెలంగాణ జాగృతిలో చేరారు. వారికి శాలువా కప్పి కవిత ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, కావేటి సమ్మయ్య కుటుంబం తెలంగాణ పట్ల ఎంతో నిబద్ధత కలిగిన కుటుంబమని అన్నారు. కావేటి మనోహర్, సబిత దంపతుల రాకతో తెలంగాణ జాగృతికి కొమురంభీమ్ జిల్లాలో మరింత బలం చేకూరిందని అన్నారు. జాగృతి సంస్థ చేపట్టే సాంస్కృతిక, సామాజిక సేవా కార్యక్రమాలలో వీరు క్రియాశీలక పాత్ర పోషిస్తారని కవిత తెలిపారు. కావేటి సమ్మయ్య 2007లో బీఆర్ఎస్ (నాటి టీఆర్ఎస్) పార్టీలో చేరారు. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో, 2011 ఉప ఎన్నికల్లో సమ్మయ్య బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచి విజయం సాధించారు. 2018లో బీఆర్ఎస్ తనకు టిక్కెట్ ఇవ్వకపోవడంతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ తర్వాత కొన్నాళ్లకు బీఆర్ఎస్‌లోకి తిరిగి వచ్చారు. 2020లో కావేటి సమ్మయ్య మృతి చెందారు.

## ఆగని ఇజ్రాయిల్ రక్తదాహం

**-మొదటి పేజీ తరువాయి:** గాజాపై ఇజ్రాయిల్ అమానవీయ, దారుణ దాడులు ఆగడం లేదు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ కఠిన చర్యలకు దిగుతోంది. ఇజ్రాయిల్ దళాలు చేపట్టిన తాజా దాడుల్లో పది మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. అక్టోబర్‌లో అమెరికా మధ్యవర్తిత్వం వహించిన కాల్పుల విరమణ తర్వాత ఇది మరొక ఉల్లంఘనగా గాజా వైద్య వర్గాలు తెలిపాయి. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... 'ఎల్లో లైన్' అవతల ఈ దాడి జరిగింది. ఉత్తర గాజాలోని అల్-ఫలూజా ప్రాంతంలో నిరాశ్రయులైన ప్రజల కోసం ఏర్పాటు చేసిన టెంట్‌పై ఇజ్రాయిల్ దళాలు దాడి చేశాయి. దీంతో అక్కడ మిగిలిన నలుగురు పాలస్తీనియన్లు మరణించారని అల్-షిఫా హాస్పిటల్ వర్గాలు తెలిపాయి. గతేడాది అక్టోబర్ 10న యూఎస్ మధ్యవర్తిత్వంతో గాజా, ఇజ్రాయిల్‌ల మధ్య 'కాల్పుల విరమణ' ఒప్పందం జరిగిన విషయం విదితమే. అప్పటినుంచి 1,500 కంటే ఎక్కువ సార్లు ఇజ్రాయిల్ ఈ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. దీంతో కనీసం 591 మంది మరణించారు. 1,590 మంది గాయపడ్డారు. పాలస్తీనియన్లను దాదాపు రోజువారీగా చంపడంతో పాటు, ఇజ్రాయిల్ ఆహారం, మందులు, వైద్య సామాగ్రి, ఆశ్రయ సామగ్రి, ఇతర అవసరాలను గాజాలోకి ప్రవేశించకుండా తీవ్రంగా పరిమితం చేసింది. ఇక్కడ దాదాపు 20 లక్షల మంది పాలస్తీనియన్లు విపత్కర పరిస్థితుల్లో నివసిస్తున్నారు. వీరిలో 15 లక్షల మంది నిరాశ్రయులు కావడం గమనార్హం. అమెరికా మద్దతుతో ఇజ్రాయిల్ అక్టోబర్ 8, 2023న గాజాపై యుద్ధాన్ని ప్రారంభించిన విషయం విదితమే. ఇప్పటి వరకు ఇజ్రాయిల్ దళాలు 72,032 మందికి పైగా పాలస్తీనియన్లను చంపినట్టు సమాచారం. దాదాపు 171,661 మందిని గాయపరిచింది. ఆ భూభాగంలోని 90 శాతం మౌలిక సదుపాయాలను నాశనం చేసింది. కాగా ఇజ్రాయిల్ దాడులతో అతలాకుతలమైన గాజాను పునర్నిర్మించడానికి 70 బిలియన్ డాలర్లకు పైగా ఖర్చవుతుందని ఐక్యరాజ్యసమితి అంచనా వేసిన విషయం విదితమే. దక్షిణ లెబనాన్‌పై దాడి దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయిల్ సైన్యం ఆదివారం దాడులకు దిగింది. హిజ్బుల్లా సాయుధ సమూహం ఉపయోగించే గిడ్డంగులను లక్ష్యంగా చేసుకున్నదని అధికారులు తెలిపారు. లెబనాన్‌లో, ఇజ్రాయిల్ సైన్యం శత్రుత్వాన్ని ఆపడానికి అంగీకరించినప్పటి నుంచి ఏడాదిలో 10,000 కంటే ఎక్కువ వైమానిక , భూ దాడులను ప్రారంభించిందని ఐక్యరాజ్యసమితి తెలిపింది. 'కాల్పుల విరమణ' ఒప్పందం తర్వాత ఇజ్రాయిల్ దాడుల్లో కనీసం 108 మంది పౌరులు మరణించారని ధ్రువీకరించినట్టు సంస్థ హక్కుల కార్యాలయం గత నవంబర్‌లో తెలిపింది. వీరిలో కనీసం 21 మంది మహిళలు, 16 మంది పిల్లలు ఉన్నారని వివరించింది. ఆ సమయంలో కనీసం 11 మంది లెబనాన్ పౌరులను కూడా ఇజ్రాయిల్ దళాలు అపహరించాయని కార్యాలయం వెల్లడించడం ఇజ్రాయిల్ దారుణ చర్యలకు అద్దం పడుతున్నది.

## పోలీస్ వాహనాన్ని ఢీకొన్న లారీ ఎస్ఐకి తీవ్ర గాయాలు

సంగారెడ్డి ఫిబ్రవరి 16 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..



సంగారెడ్డి జిల్లా చోటకూర్ సమీపంలోని సారపల్లి వద్ద సోమవారం తెల్లవారు జామున పోలీస్ వాహనాన్ని వెనుక నుండి లారీ ఢీ కొట్టింది. ఈ ఘటనలో జూపేట ఎస్సై పాండు గౌడ్ కు స్వల్ప గాయాలయ్యాయి, ఆయన ప్రస్తుతం సంగారెడ్డి లోని వెల్నెస్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. జో పేట నుండి సంగారెడ్డి వైపు వెళ్తుండగా, నాందేడ్ అకోలా జాతీయ రహదారిపై అనుమానాస్పదంగా కనిపించినా ముగ్గురు వ్యక్తులను ప్రశ్నించేందుకు వాహనాన్ని ఆపిన సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో పోలీసు వాహనం పూర్తిగా ధ్వంసం అయింది.

## నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్స్ ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 తెలంగాణ పత్రిక :

భూపాలపల్లి మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల్లో గెలిచిన భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) కౌన్సిలర్ అభ్యర్థులను సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియ జేస్తూ, ప్రజాసేవ పట్ల నిబద్ధతతో పనిచేసి భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి లో భాగస్వాములవుతూ, పార్టీ గౌరవాన్ని మరింత పెంచాలని సూచించారు. అభ్యర్థులకు అభినందనలు తెలియజేశారు.

## రామ్ శాంకర్ నగర్ కాలనీలో శివ పార్వతి కళ్యాణం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 16 తెలంగాణ పత్రిక

ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ బిజెపి నాయకులు కంటెస్టెడ్ కార్పొరేటర్ వల్లపు జగన్ యాదవ్ దంపతులు రామ్ శంకర్ నగర్ ఆలయంలో మహాశివ రాత్రి సందర్భంగా శివపార్వతుల కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు అనిల్ ధర్మారెడ్డి శ్రీనివాస్ పంతులు ప్రదీప్ జోషి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్ బిడ్ తండా శివాలయంలో పూజలు



ముధోల్:16ఫిబ్రవరి (తెలంగాణ పత్రిక)

మండలంలోని ఎడ్ బిడ్ తండా శివాలయంలో భక్తులు మహా శివరాత్రి పండుగాను పురస్కరించుకొని శివలింగానికి ప్రత్యేక పూజలను చేశారు. ఆలయ పూజారి శంకర్ ఆధ్వర్యంలో వేకువజామున శివలింగానికి పాలు, పువ్వులు బిల్వార్చనతో ప్రత్యేక పూజలను చేసి అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా పూజారి మాట్లాడుతూ గత 15 సంవత్సరాల క్రితం ఎడ్ బిడ్ తాండ పంట పొలాల్లో పుట్టగా ఉండి అందులో నాగుపాము ఉండేదని,దీంతో శివలింగం బయట పడినట్లు పూజారి తెలిపారు. అప్పటి నుండి పూజారి శంకర్ శివాలయాన్ని ఏర్పాటు చేయాలని కలలో రావడంతో ఆలయాన్ని గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేశారు. ప్రతి మహా శివరాత్రిన శివాలయంలో శివునికి పూజలను ఎడ్ బిడ్ తాండవాసులు చేసి మహాశివ రాత్రిని ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయానికి వచ్చి శివలింగాన్ని దర్శించు కుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం. కుబీర్ మండలంలోని సోనారి గ్రామానికి చెందిన సాహెబ్ రావు శివాలయానికి గేటును విరాళంగా అందజేశారు. అనంతరం ఉపవాస దీక్షలను చేపట్టిన భక్తులు ఆలయ ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొని దీక్షలను విరమణ చేశారు. ఈ కార్యక్రమంలో బైంసా మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామ్ నాథ్, తాండవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వేదికగా బండి సంజయ్, బీజేపీ సైనికుల దమ్ము ఏందో చూపిస్తాం

- నూతనంగా ఎన్నికైన కరీంనగర్ మేయర్, డిప్యూటీ మేయర్లకు అభినందనలు

కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి16(తెలంగాణ పత్రిక)



సీఎం రేవంత్ రెడ్డి మెజారిటీ సీట్లను సాధించిన బీజేపీకి మేయర్, డిప్యూటీ మేయర్ పదవి దక్కకుండా మంత్రులు, బీఆర్ఎస్, ఎంఐఎంతో కలిసి మీరు చేయని కుట్రలు లేవు. అయినా బండి సంజయ్ రాజకీయం ముందు, బీజేపీ సైనికుల పోరాట పటిమ ముందు మీ కుట్రలన్నీ పటాపంచులైనయ్. కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల కబడ్డీ ఆటలో మీ అందరినీ ఓడించి బీజేపీ కప్ గెలుకుంది. ఈ వేదికగా ఇప్పుడు చెబుతున్నా మీరు అనవసరంగా, అప్రజాస్వామికంగా నన్ను కెలికి ఆట మొదలుపెట్టారు. ఇక మీ ఆటకు నేను ముగింపు ఇస్తా"అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సీఎం రేవంత్ రెడ్డికి అల్టిమేటం ఇచ్చారు. ఈరోజు కరీంనగర్ లో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక అనంతరం... నూతనంగా ఎన్నికైన మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ కార్పొరేటర్లతో కలిసి మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డితోపాటు కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలన్నీ ఒక్కటి కావడానికి కారణమేంటి? ప్రజాస్యామ్యాన్ని అపహాస్యం చేసేలా ఫాంహౌజ్ వేదికగా కుట్రలు ఎందుకు చేశారు? ఎవరిపై మీ కోపం? కాంగ్రెస్ గెలిచింది 14 సీట్లు, ఎంఐఎం గెలిచింది 3 సీట్లు, బీఆర్ఎస్ గెలిచింది 9 సీట్లు... అన్నీ కలుపుకున్నా 26 సీట్లు మాత్రమే. మ్యాజిక్ ఫిగర్ దాటనే లేదు. ఇవన్నీ తెలిసి ఎందుకు బీజేపీని అడ్డుకునే ప్రయత్నం చేశారు. మీ చీకటి ఒప్పందాలేమిటి? మేయర్, డిప్యూటీ మేయర్ లకు అభినందనలు తెలియజేస్తున్న. కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయ జెండాను ఎగరేయాలని ఎన్నో ఏళ్లుగా కల కన్నం. ప్రజలంతా ఎదురు చూశారు. ఆ కల సాకారమైన ఈరోజు చాలా సంతోషంగా ఉంది. కరీంనగర్ గడ్డపై జరిగిన ఈ మున్సిపల్ కబడ్డీ ఆటలో ఇతర పార్టీలన్న కుట్రలు చేసినా బీజేపీ మేయర్ కప్ గెలుచుకుంది. బీజేపీని ఓడించేందుకు చెప్పలేని, కంటికి కన్పించని కుట్రలెన్నో జరిగాయి. అధికారం చేతిలో ఉంది కదా అని బీజేపీ 30 సీట్లు సాధించినా, ఇండిపెండెంట్లు మావైపు ఉన్నా మమ్ముల్ని ఓడించేందుకు కుట్రలు జరిగాయి.రాష్ట్ర ముఖ్యమంత్రి మొదలుకుని మంత్రులు, కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలన్నీ కలిసి రెండ్రోజులుగా జరుగుతున్న కుట్రలను చూసి ప్రజలే విస్తుపోయారు. ఇన్ని కుట్రలు, కుతంత్రాలు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయాలనుకుంటున్నారా? అంటూ సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడ చూసినా ఇదే చర్చ జరిగింది.రాష్ట్రంలో అధికార మార్పిడి జరగాలన్నా, తెలంగాణ వచ్చినా కరీంనగర్ వేదికగా మార్పు మొదలైన సంగతి తెలిసిందే. అందులో భాగంగానే కరీంనగర్ మేయర్ పదవిని బీజేపీ కైవసం చేసుకుంటే రాష్ట్రంలోనూ బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమనే భయంతో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలన్నీ ఒక్కటై కుట్ర చేశాయి. కానీ మేం ప్రజల సహకారం, అమ్మవారి ఆశీస్సులతో ఆ కుట్రలన్నీ భగ్నం చేశాం.2005లో ఇదే రోజున నేను కార్పొరేటర్ గా తొలిసారి ఎన్నికైనప్పుడు ఎంతో సంతోషపడ్డా. మళ్లీ ఈరోజు ఇదే కార్పొరేషన్ పై మేయర్ పీఠాన్ని బీజేపీని దక్కించుకున్నందుకు అంతకంటే ఎక్కువ సంతోషంగా ఉంది. మేయర్ గా కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు ఎన్నిక కావడం చాలా ఆనందంగా ఉంది. మా మేయర్, డిప్యూటీ మేయర్ కార్పొరేటర్లు గుణవంతులు, నీతిమంతులు... అవినీతికి ఆస్కారం లేకుండా పనిచేస్తారు. కార్పొరేషన్ లో అవినీతికి తావు లేకుండా ప్రజలకు అండగా ఉంటూ కరీంనగర్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం. ఎన్నికల వరకే రాజకీయాలు. ఎన్నికల తరువాత అభివృద్ధే మా లక్ష్యం. ఇందుకోసం అన్ని పార్టీలు కలిసి రావాలని కోరుతున్నా, కరీంనగర్ అభివృద్ధి విషయంలో ప్రజలు లేటైనా లేటెస్టుగా తీర్పునిచ్చారు. అధిక మెజారిటీని ఇచ్చి ఆశీర్వదించారు. మేయర్, డిప్యూటీ మేయర్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ, అమిత్ షాను కలిసి కరీంనగర్ కు అత్యధిక నిధులు తెచ్చి అభివృద్ధి చేసేందుకు యత్నిస్తా.బాధాకరమైన విషయం ఏంటంటే... బీజేపీకి మేయర్ పదవి రాకుండా ఉండేందుకు జరిగిన కుట్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా భాగస్వాములు కావడం ఆశ్చర్యం కలిగించింది. గత రెండ్రోజులుగా అనేక కుట్రలు చేశారు. ఇబ్బంది పెట్టారు. నేను నమ్ముకున్న అమ్మవారి ఆశీస్సులు, ఎములాడ రాజన్న, కొండగట్టు అంజన్న, పాతబస్తీ భాగ్యలక్ష్మీ అమ్మవార్ల దీవెనలతో వాటిని అధిగమించినం.నేనడుగుతున్నా కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలన్నీ ఒక్కటి కావడానికి కారణమేంటి? ప్రజాస్యామ్యాన్ని అపహాస్యం చేసేలా ఫాంహౌజ్ వేదికగా కుట్రలు ఎందుకు చేశారు? ఎవరిపై మీ కోపం? కాంగ్రెస్ గెలిచింది 14 సీట్లు, ఎంఐఎం గెలిచింది 3 సీట్లు, బీఆర్ఎస్ గెలిచింది 9 సీట్లు... అన్నీ కలుపుకున్నా 26 సీట్లు మాత్రమే. మ్యాజిక్ ఫిగర్ దాటనే లేదు. ఇవన్నీ తెలిసి ఎందుకు బీజేపీని అడ్డుకునే ప్రయత్నం చేశారు. మీ చీకటి ఒప్పందాలేమిటి? మున్సిపల్ ఎన్నికలకు ముందు వాళ్లు(కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం) ఆట స్టార్ట్ చేశారు. బీజేపీ ఆ ఆటకు ముగింపు ఇవ్వబోతున్నా ముఖ్యంగా కాంగ్రెస్ కు ఛాలెంజ్ విసురుతున్నా ఎక్కడికక్కడ 6 గ్యారంటీలను అమలు చేసేదాకా మీ మెడలు వంచుతాం. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పతనానికి ముగింపు పలుకుతాం. అందుకు కరీంనగరే వేదిక కాబోతోంది. గత రెండ్రోజులుగా కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కుట్రలను చూసి మేం భయపడలే. కనీస వ్యూహం, ఎత్తుగడలకు లేకుండా వ్యవహరించిన తీరును చూసి మేమంతా నవ్వుకున్నాం. ఈ విషయంలో బీఆర్ఎస్ కార్పొరేటర్ల పంథాను చూసి అభినందించకుండా ఉండలేకపోతున్నా. ప్రజాస్వామ్య తీర్పును శిరసావహించాలనే ఉద్దేశంతో పార్టీ నిర్ణయానికి భిన్నంగా వ్యవహరించిన తీరు గొప్ప విషయం.ఒక్క బండి సంజయ్ ను అడ్డుకోవడానికి, బీజేపీ సైనికులను అడ్డుకోవడానికి హైదరాబాద్ శివారులోని లియోనియో రిసార్ట్స్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం చేయని కుట్రలు లేవు. అయినా ఏం సాధించారు? ఒక్క బండి సంజయ్ ను అడ్డుకోలేకపోయారు? బీజేపీ సైనికులను అడ్డుకోలేకపోయారు? కాంగ్రెస్ మేయర్ ఎన్నికలో ఎలాంటి కుట్ర లేదని, కాంగ్రెస్ కు సంబంధం లేదని ముఖ్యమంత్రి చెప్పే దుమ్ముందా? మీ కుట్ర ఉందని నేను నిరూపిస్తా. కరీంనగర్ మేయర్ ఎన్నిక విషయోం పూర్తిగా సహకరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుకు పత్ర్యేక ధన్యవాదాలు. ఈ విషయంలో ఆయన చేయని సాయం లేదు. హ్యాట్సాఫ్ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ ఫోన్ చేసి ఎప్పటికప్పుడు సహకరించారు. వారికి ధన్యవాదాలు. కరీంనగర్ గెలుపుకు ప్రధాన కారణం నరేంద్రమోదీ ఇచ్చిన నిధులు, చేసిన అభివృద్ధే కారణం. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహకారం మరువలేనిది. వీరితోపాటు కిషన్ రెడ్డి, డాక్టర్ లక్ష్మణ్, డీకే అరుణసహా బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్సీలు ఎంతో సహకారం అందించారు. ముఖ్యంగా ఇతర జిల్లాల నుండి బీజేపీ కార్యకర్తలు వచ్చి కరీంనగర్ లో బీజేపీ గెలుపు కోసం కష్టపడి పనిచేసిన తీరు అభినందనీయం.

# ముధోల్ శ్రీ పశుపతినాథ్ ఆలయానికి పోటెత్తిన భక్తులు

- జాతర లో వెలసిన రంగుల రట్నాలు
- ఉపవాస దీక్షలు విరమించిన భక్తులు

ముధోల్:16ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)



మహా శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రమైన ముధోల్ శ్రీ పశుపతినాథ్ ఆలయానికి సోమవారం భక్తుల పోటెత్తారు. శివరాత్రి వేడుకలను పురస్కరించుకొని రెండు రోజులు పాటు జరిగిన జాతర ఉత్సవాలు ముగిశాయి. శ్రీ పశుపతినాథునికి ఆలయ పూజారి ప్రణీత్ మహారాజ్ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా అన్న పూజ నిర్వహించారు. ఆలయంలో హర హర శంభో శంకర అనే నామస్మరణతో మార్మోగిపోయాయి. భక్తులు నియమనిష్ఠలతో ఉపవాస దీక్షలను చేపట్టారు. జాతర సందర్భంగా భక్తులకు పెద్ద ఎత్తున రావడంతో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నప్రసాద స్వీకారానికి దాదాపు పదివేల మంది వరకు భక్తులు వచ్చినట్లు తెలిపారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా విస్తృతంగా ఏర్పాటు చేశారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ ఈవో అన్వర్ అలీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు ఆలయ పరిసరాలను శుభ్రం చేయించారు. జాతర సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో వివిధ రకాల వస్తువులు, తినుబండారాల దుకాణాలు పెద్ద ఎత్తున వెలిశాయి. రంగుల రట్నాలు జాతరలో ఆకర్షణంగా నిలిచాయి. మహిళలు వివిధ రకాల వస్తువులు కొనుగోలు చేశారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతం గా ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. జాతర ఉత్సవా లను పురస్కరించుకొని భక్తుల సందడి నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముధోల్ సిఐ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో ఎస్సై బిట్ల పెర్సిస్ గట్టి పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

# చండూరు మున్సిపాలిటీ నూతన పాలక మండలి ఘనంగా ప్రమాణ స్వీకారం

చండూరు తెలంగాణ పత్రిక 16



నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆర్డీఓ శ్రీదేవి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో జరిగింది. ప్రజాప్రతి నిధులు, అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముందుగా నూతన మున్సిపల్ చైర్మన్‌గా కోడి శ్రీనివాసులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వైస్ చైర్మన్‌గా భూతరాజు దశరథ పదవీ ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లేశం ,ఆర్వో వెంకటేశం , వార్డు ఆఫీసర్ సాయి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ అరవింద్ రెడ్డి, భూతరాజు ఆంజనేయులు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్ , గంట సత్తయ్య, కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఐలాపురం వెంకయ్య అంతిమయాత్రలో తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు మల్లెల రామనాథం నివాళి

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 16:( తెలంగాణ పత్రిక)

ఐలాపురం వెంకయ్య అంతిమయాత్ర సోమవారం మధ్యాహ్నం 1 గంటలకు విజయవాడలోని అచ్చమాంబా వీధి, కొత్త వంతెన రోడ్డులో ఉన్న వారి స్వగృహం నుంచి ప్రారంభమైంది. 96 సంవత్సరాల సార్థక జీవితం గడిపిన వెంకయ్య మరణం కుమ్మర శాలివాహన సమాజానికి తీరని లోటుగా నిలిచింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి తరఫున రాష్ట్ర నాయకుడు మల్లెల రామనాథం పాల్గొని ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన మాట్లాడుతూ, "సామాన్య కుటుంబంలో జన్మించిన వెంకయ్య తన కృషి, నిబద్ధతతో సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన జీవితం యువతకు ఆదర్శప్రాయం" అని పేర్కొన్నారు. వెంకయ్య సమాజ అభ్యున్నతికి కట్టుబడి పనిచేసిన వ్యక్తి అని, ఆయన సేవలు తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని రామనాథం అన్నారు. కుటుంబ సభ్యులైన ఐలాపురం భాస్కర్ శ్రీనివాస్, ఐలాపురం రాజాగారులను



పరామర్శించి మనోధైర్యం కల్పించారు. పలువురు సామాజిక, రాజకీయ నాయకులు, సంఘ ప్రతినిధులు అంతిమయాత్రలో పాల్గొని నివాళులు అర్పించారు. వెంకయ్య ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ధైర్యం కలగాలని తెలంగాణ జన సమితి నాయకులు ఆకాంక్షించారు.

# కామారెడ్డి అభివృద్ధి కోసమే టిఆర్ఎస్ మద్దతు

– ప్రభుత్వ సలహాదారు మహ్మదాలి షబ్బీర్

కామారెడ్డి ,ఫిబ్రవరి 16, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి ఎమ్మెల్యే అవినీతి పై ఊకదంపుడు మాటలు వద్దని, ఎమ్మెల్యేనే పెద్ద అవినీతి కింగ్ అని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. పట్టణంలోని తన నివాసంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు .

**అభివృద్ధి కోసమే పొత్తు**

షబ్బీర్అలీ మాట్లాడుతూ కామారెడ్డి అభివృద్ధి కోసం 22మంది కాంగ్రెస్ కౌన్సిలర్లతో పాటు 11మంది బీఆర్ఎస్ కౌన్సిలర్ల మద్దతు తీసుకున్నామన్నారు. అనంతరం ఉమారాణి ఛైర్పర్సన్గా ఎన్నికయ్యారని, వైస్ ఛైర్మన్ బీఆర్ఎస్కు వెళ్లిందన్నారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డిని కలిసినప్పుడు నిజామాబాద్ స్మార్ట్ సిటీ కోసం రూ.వెయ్యి కోట్లు ఇస్తున్నామని చెప్తే కామారెడ్డికి కూడా రూ.500 కోట్లు ఇవ్వాలని ఆడిగినట్టు చెప్పారు. ప్రత్యేక నిధుల కింద కామారెడ్డికి రూ.300 కోట్లు ఇస్తానని సీఎం హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఇప్పటికే కామారెడ్డిలో రూ.200 కోట్లతో పలు పనులు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. కామారెడ్డిలో తాగునీటి



సమస్య లేకుండా శాశ్వత ప్రాతిపదికన పనులు జరుగుతున్నాయని, మార్చి చివరి నాటికి పూర్తిస్థాయిలో కామారెడ్డి పట్టణంలో తాగునీటి సమస్య తీరుతుందన్నారు. పట్టణంలో 8 కిలోమీటర్ల అంతర్గత పైప్లైన్ పనులు కొనసాగుతున్నాయన్నారు.

# బీబీపేట్‌లో రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నివారణ పై అవగాహన

కామారెడ్డి ,ఫిబ్రవరి 16, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా రవాణా అధికారి జె. శ్రీనివాస్ ఆదేశాల మేరకు, బిబిపేట మండల కేంద్రంలోనిమహాత్మ జ్యోతిబా పులే రెసిడెన్షియల్ కళాశాల లో రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నివారణపై సోమవారం విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ గోవింద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రవాణా శాఖ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సహాయక మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు ఇర్షద్ ఆలీ, కె. ఉదయ్ కుమార్ విద్యార్థుల నుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూప్రతి ఒక్క విద్యార్థి విధిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలి. నిర్లక్ష్యం కారణంగా జరిగే ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి" అని సూచించారు. ఎండి ఇర్షద్ అలీ రాహ్ వీర్ స్కీమ్ ,గుడ్ సమారిటన్ చట్టం గురించి తెలిపారు. అలాగే యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ



కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విద్యార్థులకు రోడ్డు భద్రత నియమావళిపై కరపత్రాలు పంపిణీ చేశారు.

# 12వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ పులిమామిడి మమతకు ఘన సన్మానం

సదాశివపేట, ఫిబ్రవరి 16, (తెలంగాణ పత్రిక)

సదాశివపేట పట్టణంలో ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో 12వ వార్డు నుంచి పోటీ చేసి ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ శ్రీమతి పులిమామిడి మమతను పి.ఎం.ఆర్ యువసేన నాయకులు ఘనంగా సన్మానించారు. సదాశివపేట పట్టణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో యువసేన నాయకులు పూలమాల లు, శాలువాలతో మమతను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పులిమామిడి మమత మాట్లాడుతూ, ఈ ఎన్నికల్లో తన విజయానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు, నాయకులకు, అలాగే వార్డు ప్రజలకు పేరు పేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల ఆశయాలను నెరవేర్చేలా వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పి.ఎం.ఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, గుణాకర్, ఆనంద్, అఖిల్, ఆంజనేయులు గౌడ్, మాలె శ్రీను, సుధాకర్, శివ, తాలెల్మ



రాము, సోమ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి నగరపాలక సంస్థలో ప్రజావాణి

– ప్రధాన కార్యాలయంలో హాజరైన కమిషనర్, ఎం.ఎం.సి శ్రీ. టి వినయ్ క్రిష్ణారెడ్డి, ఐ.ఏ.ఎస్

– కమిషనర్ తో పాటు హాజరైన అన్ని విభాగాలవిభాగాధిపతులు

– అన్ని జోనల్ సర్కిల్ కార్యాలయాలలో పాల్గొన్న సంబంధిత జడ్సిలు, డిసి లు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 16 తెలంగాణ పత్రిక

సోమవారం ఉదయం 10గం.ల 30ని.ల నుండి మధ్యాహ్నం 1గం. వరకు మల్కాజిగిరి నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో కమిషనర్, ఎం.ఎం.సి టి. వినయ్ క్రిష్ణారెడ్డి, ఐ.ఏ.ఎస్ అన్ని విభాగాల విభాగాధిపతులతో కలిసి పాల్గొన్నారు. పౌరులు నేరుగా కమిషనర్ని కలిసి తమ సమస్యలను అందజేశారు. కమిషనర్ పౌర





సమస్యలను సత్వరంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పౌరులకు అందుబాటులో అన్ని జోనల్ సర్కిల్ కార్యాలలో కూడా ప్రజావాణి జరుగుతుంది అని తెలిపారు ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజావాణిలో నమోదైన పిర్యాదులు మొత్తం పిర్యాదులు 15 విభాగాల వారిగా అందిన పిర్యాదులు ఇంజనీరింగ్ – 03, ఎలక్ట్రికల్ – 01, పారిశుధ్యం – 01, టౌన్ ప్లానింగ్ – 10.

# కేటీఆర్ సేన రాష్ట్ర కార్యదర్శిగా నా రెడ్డి రామకృష్ణారెడ్డి నియామకం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16, తెలంగాణ పత్రిక





కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, ఇల్లంతకుంట మండలానికి చెందిన నా రెడ్డి రామకృష్ణారెడ్డిని కేటీఆర్ సేన రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రజలను విస్మరిస్తున్న తీరును ఏదైతే ఉందో పూర్తి స్థాయిలో ప్రశ్నిస్తామని మెంగని మనోహర్ తెలిపారు. కెసిఆర్ పాలన తెలంగాణకు శ్రీరామ రక్షా అని, తెలంగాణకు ముఖ్యమంత్రి గా కేసీఆర్ అయ్యేదాకా కేటీఆర్ సేన విశ్రాయించాబొమన్నారు.నా రెడ్డి రామ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, నాపై నమ్మకంతో కేటీఆర్ సేనలు నాకు రాష్ట్ర కార్యదర్శిగా అవకాశం కల్పించిన మెంగని మనోహర్ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలు ఏవైతే ఉన్నాయో అవి నెరవేర్చేదాక కాంగ్రెస్ ప్రభుత్వం పైన పోరాటం చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కేటీఆర్ సేన బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

# కొత్తగూడెం మేయర్‌గా మూడ్ గణేష్ ప్రమాణ స్వీకారం

– గణేష్కు శుభాకాంక్షలు తెలిపిన శంషాబాద్ సిపిఐ మండల కార్యదర్శి నర్ర గిరి



రాజేంద్రనగర్ ప్రతినిధి ఫిబ్రవరి 16 తెలంగాణ పత్రిక.

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్గా మూడ్ గణేష్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి సంతోషాన్ని వ్యక్తం చేస్తూ నూతన మేయర్కు శుభాకాంక్షలు తెలియజేశారు.నర్రగిరి మాట్లాడుతూ మేయర్ మూడ్ గణేష్ పట్టణాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. పారదర్శక పాలన, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సేవలందించాలని సూచించారు. కొత్తగూడెం అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు నూతన మేయర్ సమగ్ర ప్రణాళికతో పనిచేయాలని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలని సిపిఐ శంషాబాద్ మండల కమిటీ తరఫున అభినందనలు తెలిపారు.

# అధికారులు ప్రజాప్రతినిధుల ఒత్తిడికి తలొగ్గి తప్పుడు సంతకాలు చేయవద్దు

– కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి



కామారెడ్డి , ఫిబ్రవరి 16, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

జిల్లాలోని అధికారులు జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని, ప్రజాప్రతినిధుల ఒత్తిడికి తలొగ్గి తప్పుడు సంతకాలు చేయవద్దని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. సోమవారం కామారెడ్డిలో పాలవర్గం ప్రమాణ స్వీకారం అనంతరం విలేకరులతో మాట్లాడారు. మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక ఎలా జరిగిందో ప్రజలు ఆలోచించాలని ఎమ్మెల్యే అన్నారు. తాను ఎమ్మెల్యేగా అయిన తర్వాత మున్సిపాలిటీలో అవినీతి లేకుండా చేశానన్నారు. మరో మూడేళ్లు కూడా ఇదే రీతిలో ఉంటుందని స్పష్టం చేశారు. మున్సిపాలిటీలో అవినీతికి పాల్పడితే సహించేది లేదన్నారు. ఎక్కడైనా అవినీతి కనిపిస్తే తనకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కూరగాయల సాగుకు ఎకరాకు రూ.9,600 సబ్సిడీ

కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి16( తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు ఉద్యానవన శాఖ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా రైతులకు ఎకరాకు రూ.9,600 సబ్సిడీ అందించనున్నట్లు జిల్లా ఉద్యానవన మరియు పట్టుపరిశ్రమ శాఖ అధికారులు తెలిపారు. రైతులు ఆధునిక పద్ధతుల్లో కూరగాయల సాగు చేయడానికి అవసరమైన విత్తనాలు, ఎరువులు, పంట సంరక్షణ మందులు, మల్చింగ్ షీట్లు తదితర వ్యవసాయ ఇన్పుట్ల కొనుగోలుకు ఈ సబ్సిడీ ఉపయోగపడనుంది. కూరగాయల సాగు ద్వారా రైతులు తక్కువ వ్యవధిలో మంచి ఆదాయం పొందవచ్చని అధికారులు పేర్కొన్నారు. అర్హత కలిగిన రైతులు తమ సంబంధిత మండల వ్యవసాయ అధికారులను సంప్రదించి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అవసరమైన పత్రాలు సమర్పించిన తర్వాత నియమావళి ప్రకారం సబ్సిడీ మంజూరు చేయబడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లాలో రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ముందుకు రావాలని జిల్లా ఉద్యానవన మరియు పట్టుపరిశ్రమ శాఖ అధికారులు పిలుపునిచ్చారు.

## కొలువుదీరిన బిచ్కుంద మున్సిపల్ నూతన పాలకవర్గం

– చైర్మన్‌గా సీమ షెట్కార్ , వైస్ చైర్మన్‌గా భాగ్యలక్ష్మి ప్రమాణ స్వీకారం




కామారెడ్డి, ఫిబ్రవరి 16, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంబిచ్కుంద వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో సోమవారంనూతన మున్సిపల్ పాలకవర్గం కొలువుదీరింది. ఎన్నిక ప్రక్రియలో మున్సిపల్ చైర్మన్ గా సీమ షెట్కార్ , వైస్ చైర్మన్‌గా భాగ్యలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం వారు పదవీ బాధ్యతలను స్వీకరిస్తూ ప్రమాణ స్వీకారం చేశారు. నూతన పుర పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్ సీమ షెట్కార్ , వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి గార్లను ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. బిచ్కుంద పట్టణ అభివృద్ధిలో నూతన పాలకవర్గం చురుకైన పాత్ర పోషించాలని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు.

## కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా

– ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 16 తెలంగాణ పత్రిక

కాప్రా డివిజన్ పరిధిలోని తిరుమల శివపురి ప్రాంతంలో సుమారు రూ.30 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ (యూజీడీ ) పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ తిరుమల శివపురి ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజ్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఈ యూజీడీ పనులు ఎంతగానో ఉపయోగ పడతాయని తెలిపారు అభివృద్ధే లక్ష్యంగా మౌలిక వసతుల కల్పనకు ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకుంటునము అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు బైరీ నవీన్ గౌడ్ అధికారులు ప్రెసిడెంట్ సతీష్ బాబు, గిల్బర్ట్, జనరల్ సెక్రటరీ యోగానంద్, వైస్ ప్రెసిడెంట్ శంకర్, రమేష్, ట్రెజరర్ ఆంజనేయులు, జాయింట్ సెక్రటరీ మహేష్, వంశీ ఇతర కాలనీ సభ్యులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ మున్సిపల్‌లో నూతనంగా ఎన్నికైన చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్ ఘనంగా పదవి ప్రమాణ స్వీకారం



నిర్మల్ జిల్లా తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 16

నిర్మల్ మున్సిపల్ పాలక వర్గం సభ్యులు సోమవారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. నిర్మల్ మున్సిపల్ కార్యాలయ మొదటి అంతస్తు మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్ హాల్లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గెలిచిన 42 మంది కౌన్సిలర్ల చేత రిటర్నింగ్ అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ల ఎన్నిక కోసం ఎన్నికల ప్రక్రియను చేపట్టగా చైర్మన్గా 36 వార్డ్ నుండి గెలిచిన అప్పాల కావ్యను చైర్మన్ అభ్యర్థిగా ప్రతిపాదించగా వైస్ చైర్మన్గా 37 వార్డు నుండి గెలిచిన అప్పాల గణేష్ చక్రవర్తిని సభ్యులు ప్రతిపాదించారు. వీరికి పోటీగా ఎవరు రాకపోగా మున్సిపల్ చైర్మన్గా అప్పాల కావ్య, వైస్ చైర్మన్గా అప్పాల గణేష్ చక్రవర్తి ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు.అధికారుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్దే మా ధ్యేయం

– ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

– మేయర్ గా దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్ ఎన్నిక

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16,(తెలంగాణ పత్రిక )



మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పీఠం కాంగ్రెస్ కైవసం చేసుకున్నప్పటికీ మేయర్, డిప్యూటీ మేయర్ లను కాంగ్రెస్ ప్రకటించక పోవడంతో అందరిలో ఉత్కంఠ నెలకొంది.సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో కార్పొరేటర్ల ప్రమాణ స్వీకరణ కార్యక్రమాన్ని ఆర్డీవో ఏర్పాటు చేశారు.ముందుగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన 3 గ్గురు కార్పొరేటర్ లు చేరుకోగా, సమయానికి కాంగ్రెస్ కార్పొరేటర్ లంతా ఒకేసారి ప్రత్యేక వాహనంలో చేరుకున్నారు. ఆర్డీవో తెలుగు అక్షరాల ఆల్ఫాబేట్ ఆధారంగా కార్పొరేటర్ లతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్పొరేషన్ కార్పొరేటర్ ల ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఎక్షఫిషియో సభ్యుడిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే సమక్షంలో మేయర్, డిప్యూటీ మేయర్ లను ప్రకటించారు. వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్ వారి హోదాలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ కార్పొరేషన్ అభివృద్ధి కి పూర్తి సహాయం అందిస్తానని, అభివృద్దే మా లక్ష్యం అని అన్నారు. గత రెండున్నర ఏళ్లలో నియోజకవర్గం లో ఏ మేరకు అభ్జివృద్ధి చేశానో ప్రజలందరికి తెలుసన్నారు. 60 డివిజన్ లలో ఎలాంటి సమస్యలున్న పరిష్కరించేందుకు మేయర్, డిప్యూటీ మేయర్ ల ఆధ్వర్యంలో పూర్తి చేస్తామన్నారు. ఎన్నికైన మేయర్, డిప్యూటీ మేయర్ లు మాట్లాడుతూ కార్పొరేషన్ లోని అన్ని డివిజన్‌ల అభివృద్ధిని ఎమ్మెల్యే సహకారంతో ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావులేకుండా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలుపుతామన్నారు. అనంతరం పట్టణంలో విజయోత్సవ ర్యాలీ చేపట్టారు.

# బీరంగూడలో ఘనంగా మహాశివరాత్రి అన్నదాన కార్యక్రమం

– 25 ఏళ్లుగా సేవా యజ్ఞాన్ని కొనసాగిస్తున్న కాటా కృష్ణ గౌడ్, బిజిలి శ్రీరాములు బృందం

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 16 తెలంగాణ పత్రిక




బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ ప్రాంగణంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గత 25 సంవత్సరాలుగా నిర్విఘ్నం గా కొనసాగుతున్న నిత్య అన్నదాన కార్యక్రమం ఈ ఏడాది కూడా భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభమైంది. ప్రముఖ దాతలు కాటా కృష్ణ గౌడ్ మరియు బిజిలి శ్రీరాములు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఈ మహత్తర సేవా కార్యక్రమాన్ని పాతికేళ్లుగా నిర్వహిస్తూ భక్తులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. స్వామివారిపై ఉన్న అపారమైన భక్తితో దర్శనానికి వచ్చే భక్తుల ఆకలి తీర్చడమే తమ లక్ష్యమని వారు తెలిపారు. మహాశివరాత్రి జాతర సందర్భంగా నాలుగు రోజుల పాటు ఈ అన్నదాన కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహిస్తున్నారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే వేలాది మంది భక్తులకు రుచికరమైన, శు చికరమైన భోజనాన్ని వడ్డిస్తూ విశేష సేవ అందిస్తున్నారు. కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా కాటా కృష్ణ గౌడ్, బిజిలి శ్రీరాములు కుటుంబ సభ్యులు స్వయంగా అక్కడే ఉండి భక్తులకు వడ్డన చేస్తూ తమ సేవా భావాన్ని చాటుతున్నారు. మహాశివరాత్రి జాతరకు విచ్చేసే భక్తులందరూ ఈ అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు ఆకాంక్షించారు.

# ప్రమాదకరంగా గ్యాస్ గోడౌన్

– సంవత్సరాలుగా చోద్యం చూస్తున్న అధికారులు...!

– అమాయకుల ప్రాణాలతో చెలగాటమేనా...!




రంగారెడ్డి జిల్లా,ఫిబ్రవరి 16 (తెలంగాణ పత్రిక):

రంగారెడ్డి జిల్లా,మంచాల మండలం,లోయపల్లి గ్రామంలోని సాయి శరత్ గ్యాస్ గోడౌన్ ప్రమాదకరంగా ఉంది.ఈ గోదాంకి ఆనుకొని సంబంధిత కార్యాలయం ప్రమాదగంటికలు మోగిస్తుంది.ఎల్.పీ.జి నిబంధనల ప్రకారం గ్యాస్ గోదాంకి గాని,గోదాం ప్రహరికి గాని ఆనుకొని ఎలాంటి విద్యుత్ సరఫరా ఉండకూడదు. లోయపల్లి గ్రామంలో మాత్రం ఎల్.పీ.జి నిబంధనలకు పూర్తి విరుద్ధంగా ఈ సాయి శరత్ గోదాం నిర్వహిస్తున్నారు. దాదాపు 10 సంవత్సరాలుగా ప్రమాద కరంగా ఈ గోదాం ఉన్నా అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని గ్రామస్తులు వాపోతున్నారు.ఈ గ్యాస్ గోదాంకు ఆనుకొని ఉన్న ఈ కార్యాలయం లో ఏ చిన్న అగ్ని ప్రమాదం జరిగిన భారీ ఆస్తి నష్టం,ప్రాణ నష్టం వాటిల్లే అవకాశం ఉంది.కానీ ఇప్పటివరకు ఏ అధికారి కూడా చర్యలు తీసుకోకపోవడం అధికారుల పనితీరుకు అద్దం పడుతుంది.ఈ గ్యాస్ గోదాంకి గాని,డీలర్ అనుమతులకై గాని పలు శాఖల అనుమతి తప్పనిసరిగా ఉంది.అందులో పౌర సరఫరా శాఖ, అగ్నిమాపక శాఖ అనుమతులు ప్రధానంగా ఉన్నాయి. సంవత్సరాలుగా ప్రమాదకరంగా ఉన్న ఈ గోదాంని ఏ ఒక్క శాఖ చర్యలు తీసుకున్న ఇలా నిర్లక్ష్యంతో ఇంత కాలం ఇలా ప్రమాదకరంగా ఉండేది కాదని అర్థమవుతోంది. నిత్యం గ్యాస్ గోదాంలో దాదాపు పదిమంది ఉద్యోగులు పనిచేస్తారు. ఏదైనా చిన్న అగ్ని ప్రమాదం జరిగిన ముందుగా ఈ ఉద్యోగుల ప్రాణాలు గాల్లో కలుస్తాయి.తర్వాత సంబంధిత సమస్యలకై కార్యాలయానికి వచ్చే అమాయకుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఎలాంటి ప్రమాదం సంభవించక ముందే అధికారులు కళ్ళు తెరుచుకొని డీలర్ పై శాఖపరమైన చర్యలు తీసుకొని, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న కార్యాలయాన్ని విద్యుత్ సరఫరాని నిలిపివేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.రాష్ట్రంలో నిత్యం ఏదో ఒక చోట అగ్ని ప్రమాదాలు జరిగిన ఘటనలు చూస్తూనే ఉన్నాం. వేసవి కాలం కావడంతో ప్రమాదాలకు అవకాశాలున్నాయి.ప్రమాదం జరిగిన రెండు రోజులు మాత్రమే హడావిడి చేసే అధికారులు మూడో రోజు ఏం పట్టనట్టు వ్యవహరిస్తారు అన్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు.ఇకనైనా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కొత్తగూడెం గెలుపు స్ఫూర్తితో ముందుకు సాగుతాం

– సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 16:



కొత్తగూడెం మున్సిపల్ ఎన్నికల ఫలితాలు రాష్ట్రవ్యాప్తంగా కమ్యూనిస్టు శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయని, ఈ విజయం రానున్న ఎన్నికల్లో మరింత బలంగా ముందుకు సాగే దిశగా స్ఫూర్తినిస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను పరిశీలిస్తే ప్రజలు సిపిఐ వైపు స్పష్టంగా మొగ్గుచూపుతున్నారని ఉమా మహేష్ తెలిపారు. దానికి నిదర్శనంగా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఎలాంటి పొత్తులు లేకుండా సిపిఐ ఒంటరిగా పోటీ చేసి 60 సీట్లలో 23 సీట్లు గెలుచుకుని అతిపెద్ద పార్టీగా అవతరించిందన్నారు. ఈ విజయాన్ని గుర్తించిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కొత్తగూడెంలో మేయర్ ఎన్నికలకు సిపిఐకి సంపూర్ణ మద్దతు ప్రకటించడం ఈ గెలుపు ప్రాధాన్యతను చాటుతోందని చెప్పారు. ఈ సందర్భంగా జగద్గిరిగుట్ట సిపిఐ కార్యాలయం వద్ద స్వీట్లు పంచుకొని విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ప్రత్యర్థి పార్టీలుకాంగ్రెస్, బిఆర్ఎస్, బీజేపీఓటర్లకు డబ్బులు పంచినప్పటికీ, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిత్యం ప్రజల మధ్య ఉండే సిపిఐకి ప్రజలు డబ్బు, కులం, మతానికి లొంగకుండా ఓటు వేసి గెలిపించారని ఉమా మహేష్ పేర్కొన్నారు. జగద్గిరిగుట్ట ప్రాంతంలో బస్తీ దవాఖానా, రోడ్డు వెడల్పు, ప్రభుత్వ వైద్యశాల ఏర్పాటు వంటి అంశాల్లో సిపిఐ చేసిన పోరాటాలు ఫలితమిచ్చాయని, అలాగే పరికిచెరువు పరిరక్షణ, లక్ష్మీ వెంకటేశ్వర స్వామి భూముల రక్షణ, బస్ డిపో ఏర్పాటు కోసం పార్టీ నిరంతరం ఉద్యమాలు కొనసాగిస్తోందన్నారు. అందుకే రానున్న ఎన్నికల్లో జగద్గిరిగుట్ట ప్రజలు కూడా సిపిఐని గెలిపిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ విజయానికి నాయకులు, కార్యకర్తలు సమైక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు హరినాథ్ రావు, రాములు, శాఖ కార్యదర్శి సహదేవరెడ్డి, ఏఐవైఎఫ్ కార్యదర్శి వెంకటేష్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, సిపిఐ నాయకులు సదానంద్, కే.వెంకటేష్, ఎం.సహదేవరెడ్డి, ఎ.కృష్ణ, నాగేష్ చారి, శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ చారి, సామిల్, రవి, జానకి రామ్, ఇమామ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నైతిక విజయం కాంగ్రెస్‌దే నీలం మధు ముదిరాజ్

**– బీఆర్ఎస్, బీజేపీ అనైతిక రాజకీయాలు బీసీ బిడ్డ ఎదుగుదలను అడ్డుకునే పన్నాగాలు**

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 16 తెలంగాణ పత్రిక

ఇస్నాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికలో నైతిక విజయం కాంగ్రెస్ పార్టీదేనని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ పేర్కొన్నారు. చైర్మన్ ఎన్నిక అనంతరం ఆయన విడుదల చేసిన ప్రెస్‌నోట్‌లో పలు ఆరోపణలు చేశారు. బీసీ బిడ్డ ఎదుగుదలను ఓర్చుకోలేక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు కుమ్మక్కు రాజకీయాలకు తెరలేపారని విమర్శించారు. బీఆర్ఎస్‌పై ఆరోపణలు చేసే రఘునందన్ రావు మళ్లీ అదే నేతల వద్దకు వెళ్లడం అనైతిక రాజకీయాలకు నిదర్శనమన్నారు. ఎంపీ ఎన్నికల సమయంలో ఉన్న బంధం నేడు బట్టబయలైందని ఆరోపించారు. తనను పార్టీ నుండి బయటకు పంపించినప్పటికీ అదే పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో ఎక్స్ అఫిషియో ఓటు వేయడం ఆయన మనస్సాక్షికే వదిలేస్తున్నామని వ్యాఖ్యానించారు. ఓటమితో తాము కుంగిపోమని, మళ్లీ ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం పని చేస్తామని స్పష్టం చేశారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్‌కు మద్దతు తెలిపిన 13 మంది కౌన్సిలర్లను ఘనంగా సన్మానించి వారి పోరాటస్ఫూర్తి, ఐకమత్యాన్ని



అభినందించారు. చైర్మన్ పదవి చేజారినంత మాత్రాన కార్యకర్తలు నిరుత్సాహ పడవద్దని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున అభివృద్ధి కార్యక్రమాలను సాధించుకుందామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటు వేసిన ప్రజలందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పటాన్‌చెరు నియోజకవర్గంలో మున్సిపల్ పీఠాల భర్తీ

**– నాలుగు మున్సిపాలిటీల్లో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు పూర్తి ఇంద్రేశం వాయిదా**

పడంగ నియోజకవర్గం ఫిబ్రవరి 16 తెలంగాణ పత్రిక

పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని మున్సిపాలిటీల్లో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల ప్రక్రియ సోమవారం ప్రశాంతంగా పూర్తైంది. నాలుగు మున్సిపాలిటీల్లో పీఠాలు భర్తీ కాగా, ఇంద్రేశం మున్సిపాలిటీలో కోరం లేకపోవడంతో ఎన్నిక వాయిదా పడింది. ఇస్నాపూర్ మున్సిపాలిటీ చైర్మన్‌గా భారాసకు చెందిన మోటే సుమలత ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీకి చెందిన మాధవి నరేంద్ర రెడ్డి ఎంపికయ్యారు. జిన్నారం మున్సిపాలిటీ చైర్మన్‌గా భారాస అభ్యర్థి జనార్ధన్ గెలుపొందగా, వైస్ చైర్మన్ పదవిని భాజపా అభ్యర్థి ప్రతాప్ రెడ్డి దక్కించుకున్నారు. గడ్డపోతారం మున్సిపాలిటీ చైర్మన్‌గా సుష్మ (మారాల్సి) ఎన్నిక కాగా, వైస్ చైర్మన్‌గా భారాసకు చెందిన మహేందర్ గౌడ్ ఎంపికయ్యారు. గుమ్మడిదల మున్సిపాలిటీలో చైర్మన్‌గా కుమార్ గౌడ్, వైస్ చైర్మన్‌గా సంధ్య ఇద్దరూ భారాస నుంచే ఎన్నికయ్యారు. ఇంద్రేశం మున్సిపాలిటీలో సభ్యుల కోరం లేకపోవడంతో




చైర్మన్ ఎన్నికను అధికారులు వాయిదా వేశారు. తదుపరి తేదీని త్వరలో ప్రకటించనున్నారు.

# కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌లో మేయర్, డిప్యూటీ మేయర్ ఏకగ్రీవ ఎన్నిక

కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 16 ( తెలంగాణ పత్రిక)

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌లో సోమవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికలు ఏకగ్రీవంగా పూర్తయ్యాయి. జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు ప్రమాణ స్వీకారం చేశారు. మొత్తం 60 డివిజన్లకు గాను ఎన్నికైన సభ్యుల్లో సీపీఐకి 22 మంది, కాంగ్రెస్‌కు 22 మంది, బీజేపీకి 1, సీపీఎంకు 1, స్వతంత్రులు 6 మంది ప్రమాణ స్వీకారం చేశారు. బీఆర్ఎస్‌కు చెందిన 8 మంది కార్పొరేటర్లు గైర్హాజరయ్యారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో 20వ డివిజన్ సీపీఐ కార్పొరేటర్ మూడ్ గణేష్ మేయర్‌గా, 8వ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ సిరిపురపు లలితా కుమారి డిప్యూటీ మేయర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎక్స్–అఫీషియో సభ్యులుగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ఓటు హక్కు వినియోగించారు. నూతన మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ పట్టణంలోని 60 డివిజన్లలో సమాన అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, సాధారణ పరిశీలకులు అమోయ్ కుమార్, అదనపు కలెక్టర్ విద్యా చందన వెబ్‌కాస్టింగ్





ద్వారా ప్రక్రియను పర్యవేక్షించారు. ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించబడినట్లు అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో కమిషనర్ సుజాతతో పాటు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ప్రత్యేక పూజల్లో మాజీ డిప్యూటీ మేయర్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 16:

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిజాంపేట్ పరిధి పలు శివాలయాలలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో మాజీ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్ పాల్గొన్నారు. నిజాంపేట్ సర్కిల్ 7వ డివిజన్ పరిధిలోని 191 ఎన్టీఆర్ నగర్‌లో మహాశివరాత్రి సందర్భంగా శ్రీ బాలా త్రిపురసుందరి దేవి సమేత విశ్వేశ్వర సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, శ్రీనివాస్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ కోలన్ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహాశివరాత్రి రోజున స్వామివారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, ప్రజలందరి పై స్వామి దీవెనలు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలు సుఖసంతోషాలతో, ఆరోగ్యవంతం



గా జీవించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ వార్డ్ సభ్యులు కూరాకుల రాము, ఆవుల రాము యాదవ్, దేవస్థాన కమిటీ సభ్యులు, 191 ఎన్టీఆర్ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 54 వ డివిజన్ ప్రజల అధిర్వాదమే గెలుపు కారణం

**– విజయోత్సవ ర్యాలీలో డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16,(తెలంగాణ పత్రిక )

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లోని 54వ డివిజన్ లో కార్పొరేటర్ గా విజయం అందించిన ప్రజలకు ఎప్పటికి రుణపడి ఉంటానని, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, మాజీ డిసిసి అధ్యక్షురాలు సురేఖ సహాయ సహకారాలతో డివిజన్ అభివృద్ధి కి మరింత కృషి చేస్తానని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్ అన్నారు. సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం డివిజన్ లో విజయోత్సవ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సల్ల రమ్య మహేష్ మాట్లాడుతూ 54 వ డివిజన్ లో ఓట్లతో ఆశీర్వదించిన ప్రజలకు అండగా ఉంటానని అన్నారు. డివిజన్ లోని వార్డుల్లో ఎక్కడ ఎలాంటి సమస్యలు




ఉన్న తొందరగ పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.నన్ను అందరించి, అభిమానించి ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.కాగా నూతనంగా డిప్యూటీ మేయర్ గా ఎన్నికైన సల్ల రమ్య మహేష్ ను వార్డు ప్రజలు శాలువాతో సన్మానించారు.

## వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు ప్రారంభం




కామారెడ్డి, ఫిబ్రవరి 16, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని వివిధ గ్రామాల నూతన వార్డు సభ్యులకు సోమవారం నుండి శుక్రవారం వరకు మండల కేంద్రంలోని రైతు వేదికలో శిక్షణ తరగతు లను ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన సభ్యులు బాధ్యతలు మెల్లగాలని ప్రభుత్వానిబంధనలు నియమాలు పాటించాలని సంక్షేమ పథకాల అమలుకు అధికారులతో కలిసి పని చేయాలని ఆయన సూచించారు. ఈ శిక్షణ తరగతులలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఆయా గ్రామాలవార్డు సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

## కాలభైరవ ఆలయంలో ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 16 తెలంగాణ పత్రిక

ఉప్పల్ బాగాయత్‌లో గల 400 సంవత్సరంలో చరిత్ర గల కాలభైరవ ఆలయంలో శివపార్వతుల కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది ఆలయ అర్చకులు వెంకటరమణ కన్నయ్య పంతులు రామకృష్ణ పంతులు ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చాణల ద్వారా జరిపించడం జరిగింది ఉదయం రుద్రాభిషేకము సాయంత్రం కాలభైరవ పూజలు అనంతరము అత్యంత వైభవ్వేత్తంగా మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా పార్వతి పరమేశ్వర ల కళ్యాణోత్సవంలో ఉపవాసంతో భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ భక్తులు పాల్గొన్నారు.

## శ్రమజీవి శతాధిక సంవత్సరాల మల్లవ్వకు ఘన నివాళి అర్పించిన

**– పండుగ సాయన్న పరపతి సంఘం**



నర్సంపేట/దుగ్గొండి/ ఫిబ్రవరి 16 తెలంగాణ పత్రిక

దుగ్గొండి మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన శతాధిక వృదురాలు శ్రమజీవి దండు మల్లమ్మ మృతదేహానికి పండుగ సాయన్న పరపతి సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులు దండు శ్రీనివాస్ ముదిరాజు కుల పెద్దమనిషి దండు రవి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు దండు నర్సయ్య లు ఘననివాళి అర్పించారు. మల్లమ్మ కుటుంబ సభ్యులు బిక్షపతి శంకర్ లను ఓదార్చి అనునిత్యం అండగా ఉంటామని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో పండుగ సాయన్న అధ్యక్షులు దండుశ్రీనివాస్ గౌరవ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు దండు రాజేందర్ లు గణకులు దండు కర్ణాకర్ పరపతి సంఘం కార్యవర్గ సభ్యులు కుల పెద్దలు దండు రవి నరసయ్య టీఎన్జీవో జనగామ జిల్లా నాయకులు దండు ఉపేందర్ మాజీ వార్డు సభ్యులు తెప్ప శంకర్ కొలువుల స్వామి మేక చంద్రు, దండు శ్రీనివాస్ మల్లమ్మ కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపూర్ గ్రామంలో శివాలయం వద్ద అన్నదాన కార్యక్రమం

మెదక్ జిల్లా చేగుంట మండల్ 16 ఫిబ్రవరి( తెలంగాణ పత్రిక)

చేగుంట మండల్ ఇబ్రహీంపూర్ గ్రామంలో అత్యంతపురాతనమైన శ్రీ శివాలయం 200 నుండి 300 సంవత్సరాల పురాతన ఈ ఆలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తెల్లవారుజామున 4.గంటల నుంచి భక్తులు స్వామి వారిని దర్శించుకుని సోమవారం ఉదయం అన్నదాన కార్యక్రమం కూడా జరిగింది అన్నదాన దాతలు. సర్పంచి జ్యోతి రాంరెడ్డి. ఉప సర్పంచ్ చౌదరి శ్రీనివాస్. ఎర్ర గొల్ల మల్లేశం .మఠం కృష్ణ.సతీష్ గౌడ్. గడీల రాజు.కుమ్మరి భూపాల్. చాకలి కుమార్. బెదరమైన స్వామి మఠం ఆంజనేయులు.. నీల రాములు మరియు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## బీరంగూడలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ



పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 16 తెలంగాణ పత్రిక

బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం దేవదాయ శాఖ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ ప్రత్యేక పర్యవేక్షణలో జరిగిన ఈ దివ్య కళ్యాణోత్సవం భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శశిధర్ గుప్తా, చైర్మన్ సుధాకర్ యాదవ్ పాల్గొని కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానార్చకులు ప్రహ్లాద్ వేదమంత్రాల మధ్య శాస్త్రోక్తంగా స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు శివపార్వతుల దివ్య కళ్యాణాన్ని తిలకించి స్వామివారి సామాన్య దర్శనం చేసుకున్నారు. మంగళవాయిద్యాలు, వేదఘోషల నడుమ జరిగిన ఈ వేడుక ఆలయ ప్రాంగణాన్ని ఆధ్యాత్మిక కాంతితో నింపింది. మహాశివరాత్రి ఉత్సవాల లో భాగంగా నిర్వహించిన ఈ మహోత్సవం భక్తులకు కన్నుల పండుగగా నిలిచింది.

## మల్లన్న కళ్యాణోత్సవము జాతర

భిక్కనూరు ఫిబ్రవరి 16 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



భిక్కనూరు మండలంలోని తిప్పాపూర్ గ్రామ సమీపంలో గల శ్రీమల్లికార్జున (స్వామి) మల్లన్న జాతర ఉత్సవాలలో భాగంగా సోమవారం పట్నాలు వేసి మల్లన్న (స్వామి) కళ్యాణోత్సవము అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఈ క్రమంలో తిప్పాపూర్ గ్రామ ప్రజలు,వివిధ గ్రామల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకొని తీర్థ ప్రసాదలు స్వీకరించారు, అనంతరం యాదవ సంఘం ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ క్రమంలో భక్తులు అన్న ప్రసాదం స్వీకరించి ఆనందం వ్యక్తపరిచారు, భక్తుల సౌకర్యార్థం యాదవ సంఘం తరపున అన్ని ఏర్పాట్లు చేశారు.

## షబ్బీర్ అలీని కలిసిన దోమకొండ కాంగ్రెస్ నాయకులు



కామారెడ్డి ,ఫిబ్రవరి 16, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

మాజీ మంత్రి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీజన్మదిన సందర్భంగా దోమకొండ మండల నాయకులు సోమవారం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి శాలువులతో సంపాదించారు. షబ్బీర్ అలీ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఈ సందర్భంగా కోరుకున్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి, పార్టీ యువజన మండల అధ్యక్షుడు ఆశ పోయిన శ్రీనివాస్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తొలి కార్పొరేటర్ గా ప్రమాణ స్వీకారం చేసిన ఆగల్ డ్యూటీ రాణి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16,(తెలంగాణ పత్రిక )



మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లోని నస్పూర్ కు చెందిన 36వ డివిజన్ నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన అగాల్ డ్యూటీ రాణి సమీప ప్రత్యర్థి బీజేపీ అభ్యర్థి పై విజయం సాధించారు.ఇక్కడ పోలైనవి1292 ఓట్లలో ఆగల్ డ్యూటీ రాణి కి 560 ఓట్లు పోలైనవి.సోమవారం కార్పొరేషన్ కార్పొరేటర్ గా ప్రమాణ స్వీకారం చేశారు. భర్త ఆగల్ డ్యూటీ రాజు నస్పూర్ మున్సిపాలిటీలో కౌన్సిలర్గా కొనసాగారు. ప్రస్తుతం నస్పూర్ మున్సిపాలిటీ కార్పొరేషన్ లో కలవడంతో 34 వ డివిజన్ నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీచేసినప్పటికి ఓటమి చెందారు. తొలిసారి కార్పొరేటర్ గా ఎన్నికైన అగల్ డ్యూటీ రాణి ప్రమాణ స్వీకారం లో కూడా తోలుతనే చేశారు. అధికారులు తెలుగు అంకెల ఆల్ఫాబెట్ ప్రకారం కార్పొటర్లను ప్రమాణం స్వీకారం చేయించారు. ఏది ఏమైనా రాజు ఓడినా రాణి తన భర్తను గెలిపించినట్లే నని స్థానికులు చర్చించుకుంటున్నారు.

# సంగారెడ్డి గడ్డ కాంగ్రెస్ పార్టీ జగ్గారెడ్డి అడ్డా

- సంగారెడ్డి మున్సిపల్ పీఠం ఏకగ్రీవం కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ.

సంగారెడ్డి ఫిబ్రవరి 16 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..

సంగారెడ్డి మున్సిపల్ పీఠం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం జగ్గారెడ్డి మొదలే చైర్మన్ పదవి ప్రకటించడం ఇవన్నీ అనుకున్నట్టుగానే జరిగిపోయాయి. ఇలాంటి అప్పుడు సంగారెడ్డి అంటే జగ్గారెడ్డి గడ్డ అని ఎన్నోసార్లు చెప్పడంతో సమానం చేయడం జరిగినది. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగినటువంటి 23వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ కూన వనిత చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు మున్సిపల్ ప్రత్యేక అధికారి జానకి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో పోటీ లేకపోవడంతో ఆమెను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వనిత మున్సిపల్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేశారు. వైస్ చైర్మన్ గా షేక్ షఫీ అహ్మద్ ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు వీరిద్దరూ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీకి చెందినవారు ఈ ఎన్నిక సంగారెడ్డి మున్సిపల్ పరిధిలో జరిగినది. పార్టీకి బలం చేకూరింది కాంగ్రెస్ అంటే జగ్గారెడ్డి అడ్డా అనే విధంగా మాట్లాడుకోవడం జరుగుతుంది కాబట్టి ఏకగ్రీవం కావడం సంతోషకరమని అందరూ తెలిపారు. 38 మంది అభ్యర్థులు పోటీలో ఉన్న అందర్నీ స్లీప్ చేసి కాంగ్రెస్ పార్టీ జగ్గారెడ్డి చెప్పినట్టుగా



కాంగ్రెస్ అభ్యర్థిని చైర్మన్గా చేస్తానని మున్సిపల్ మాటివ్వడం అనుకూలంగా మారిందని అందరూ చైర్మన్లు అనుకున్నారు అది ఇలా ఉండగా టిఆర్ఎస్ సంగారెడ్డిలో ఏముట్లకు పనికి రాకుండా పోయిందని ప్రజల నాడి ఇలాంటి అప్పుడు కాంగ్రెస్కు ప్లస్ పాయింట్ అయిందని కాంగ్రెస్ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పోటీ లేకుండా ఏకగ్రీవం కావడం కాంగ్రెస్ సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ కూనవనిత అందరికీ అభినందనలు తెలిపారు.

# అంగరంగ వైభవంగా సాగిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవం..

- మహా అన్నదానానికి పోటెత్తిన భక్తులు..
- భక్తులను అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు..

వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 16 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన శైవ క్షేత్రాలు శివ స్మరణతో మారుమోగాయి.వీణవంక కేంద్రంలో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఎస్సై ఆవుల తిరుపతి దంపతులు కుటుంబ సమేతంగా హాజరయ్యారు. మహోత్సవాల్లో భాగంగా భజన మండలి కళాకారులను, కూచిపూడి నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులను సర్పంచ్ సరోజన- రాజేంద్రప్రసాద్, ఉప సర్పంచ్ మహేందర్, మాజీ వైస్ ఎంపీపీ లత శ్రీనివాస్, ఆలయ చైర్మన్ శ్రీధర్ లు ఆలయ జ్ఞాపికలను అందజేస్తూ శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఆది దంపతుల కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితులు బ్రహ్మశ్రీ గూడ జగదీశ్వర శర్మ ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్య శర్మ, సదాశివ శర్మ సహకారంతో ఆలయ చైర్మన్ రామిడి శ్రీధర్ పర్యవేక్షణలో పార్వతి పరమేశుల కళ్యాణ మహోత్సవాన్ని ఆదివారం రాత్రి 9 గంటల నుండి 12 గంటల అంగరంగ వైభవంగా గ్రామస్తుల సహకారంతో కన్నుల పండుగగా జరిపారు. కళ్యాణ మహోత్సవానికి గ్రామస్తులు అక్షింతలు, కానుకలు స్వామివారికి సమర్పించారు. కళ్యాణ మహోత్సవాన్ని వేదమంత్రోత్సల నడుమ, బాజా భజంత్రీలతో స్వామివారిలోని ఎదుర్కొల్లు, గణపతి పూజ, రక్షాబంధనం, గోత్ర నామాలతో గ్రామ నామ సంకల్పం, కన్యాదానం, మాంగల్య ధారణ కార్యక్రమాలను కనులకు కట్టినట్టుగా, ఆధ్యాత్మికం ఉట్టిపడేలా, ఆది దంపతుల కళ్యాణ మహోత్సవాన్ని శైవ భక్తులు కమనీయంగా కమలార తిలకించారు. అర్ధరాత్రి 12 తర్వాత శివలింగంపై మారేడు దళాన్ని నుంచి భక్తులు తమ తమ గోత్రనామాలతో సంకల్ప బలాన్ని చెప్పుకుంటూ, ఇంట్లో దీపం పెట్టి జాగరణను ఆచరించారు. ఆదివారం శివ నామస్మరణతో భక్తులతో శివాలయం దద్దరిల్లింది.




సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు ఏర్పాటు చేసిన మహన్నదనానికి భక్తులు పోటెత్తారు. మహానదానంలో వీణవంక గ్రామస్తులే కాక, చుట్టుపక్క గ్రామాలలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి అన్న ప్రసాదాలను స్వీకరించారు. సోమవారం సాయంత్రం ఆదిదంపతులైన పార్వతీ పరమేశ్వరుల ఊరేగింపులో మను ఈవెంట్స్ కోలాట బృందం వారిచే నృత్య ప్రదర్శన అంగరంగ వైభవంగా గ్రామ పురవీధుల గుండా ఘనంగా జరిగింది.

# గుండె ఆపరేషన్ నిమిత్తమై చిన్నారికి మూడు యూనిట్ల రక్తం అందజేత

- మానవత్వాన్ని చాటిన రక్తదాతలు సంతోష్ రెడ్డి,రోహిత్, విక్రమ్

కామారెడ్డి ,ఫిబ్రవరి 16, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా సదాశినగర్ మండలం మల్లుపేట్ గ్రామానికి చెందిన ఏడు సంవత్సరాల చిన్నారి కళ్యాణికి గుండె ఆపరేషన్ నిమిత్తమై సికింద్రాబాద్ లోని కిమ్స్ వైద్యశాలలో ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు సామల సంతోష్ రెడ్డి, రోహిత్, విక్రమ్లు మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి రక్తదానం చేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ధర్మారావుపేట గ్రామానికి చెందిన సామల సంతోష్ రెడ్డి 47 వ సారి రక్తదానం చేయడమే కాకుండా తన తోటి సాఫ్ట్వేర్ ఉద్యోగులను కూడా రక్తదానంలో భాగస్వాములుగా చేయడం చిన్నారి ప్రాణాలను కాపాడడం కోసం ముందుకు రావడం అభినందనీయమని అన్నారు, రక్తదాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేయడం కోసం నిరంతరాయంగా పనిచేస్తున్నామని రక్త దానం చేయడానికి యువత ముందుకు రావాలని రక్త కొరత లేని సమాజం కోసం కృషి చేస్తామని అన్నారు.



# సదాశివపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పూర్తి ఆధిపత్యం

- నూతన కౌన్సిలర్లు, చైర్పర్సన్వైస్ చైర్పర్సన్ ప్రమాణ స్వీకారం

సదాశివపేట, ఫిబ్రవరి 16 ( తెలంగాణ పత్రిక)

సదాశివపేట మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. సంగారెడ్డి జిల్లా ఆర్డీవో, ఎన్నికల అధికారి గున్నాల రాజేందర్ ఆధ్వర్యంలో, తహసిల్దార్ బాలరాజు, మున్సిపల్ కమిషనర్ టి. శివాజీ సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 26 మంది కౌన్సిలర్లలో 17 మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు, ఒకరు బీజేపీ కౌన్సిలర్ ప్రమాణ స్వీకారం చేశారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన 8 మంది కౌన్సిలర్లు ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరుకాలేదు. అంతకుముందు రెండు రోజులుగా క్యాంప్కు వెళ్లిన కాంగ్రెస్ కౌన్సిలర్లు, ఉదయం 10:30 గంటలకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చర్యల ఆంజనేయులు, సిడిసి చైర్మన్ గడిల రాం రెడ్డిలతో కలిసి నేరుగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. ప్రమాణ స్వీకార అనంతరం సిడిసి చైర్మన్ గడిల రాం రెడ్డి మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం ఉంచి స్పష్టమైన మెజార్టీతో గెలిపించారని తెలిపారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి నేతృత్వంలో సదాశివపేట పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి పథకాలు, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తూ పనిచేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజార్టీ లభించడంతో మున్సిపల్ చైర్పర్సన్గా





మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్పర్సన్గా రేణుక చిరుల కూడా అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు.

# పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలి

**- కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి ,ఫిబ్రవరి 16, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డిజిల్లాలో మార్చి2026లో నిర్వహించబడనున్న ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలు 14.03.2026 నుండి 16.04.2026 వరకు ప్రతిరోజు ఉదయం 09:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని. ఈ పరీక్షలను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా స్థాయి అధికారులతో సోమవారం మినీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పరీక్షల సందర్భంగా తీసుకోవలసిన ముఖ్యమైన చర్యల పై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లు, ట్రెజరీ స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచిన ప్రశ్నాపత్రాల రక్షణ కోసం 24 గంటలూ 14 సాయుధ గార్డులు నియమించాలని, ఐదు రూట్లలో ప్రశ్నాపత్రాల పంపిణీకి సాయుధ గార్డుల బృందాలు ఏర్పాటు చేయబడతాయన్నారు. జిల్లాలోని 65 పరీక్షా కేంద్రాలలో పోలీసు బందోబస్తుతో పాటు పరీక్షా సమయాల్లో (ఉ. 8:00 నుండి మ. 1:00 వరకు) కేంద్రాల పరిసర ప్రాంతాలలోని జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలని, ఫ్లయింగ్ స్క్వాడ్ విధుల కోసం ముగ్గురు పోలీసు అధికారులు నియమించాలని అన్నారు. డీఈవోకార్యాలయంలో పోలీస్ వైర్‌లెస్ సెట్ ఏర్పాటు చేయాలని రెవెన్యూ శాఖ చర్యలు పరీక్షా రోజులలో ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో U/S 163 BNSS (U/S 144 Cr.P.C) అమలు చేయబడుతుందన్నారు. సి కేటగిరీ కేంద్రాల లో సిట్టింగ్ స్క్వాడ్‌లుగా 12 మంది రెవెన్యూ అధికారులను నియమించడం జరుగుతుందని, ఫ్లయింగ్ స్క్వాడ్‌లకు ముగ్గురు డిప్యూటీ తహశీల్దార్ స్థాయి అధికారులను నియమించాలని, ట్రెజరీ శాఖ పరీక్షల నిర్వహణకు సంబంధించిన బిల్లులు సకాలంలో ఆమోదించాలని, గోప్యమైన సామగ్రి భద్రపరచేందుకు ఐ డి ఓ సి ట్రెజరీ స్ట్రాంగ్ రూమ్‌ను వినియోగించాలని తెలిపారు. హైదరాబాద్‌లోని ప్రభుత్వ పరీక్షల సంచాలకుల కార్యాలయం నుండి రహస్య సామగ్రి స్వీకరణకు జాయింట్ కస్టోడియన్‌ను నియమిస్తారు. రవాణా సదుపాయాలు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ద్వారా పరీక్షా తేదీలలో అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని, గ్రామాల నుండి కేంద్రాలకు ఉదయం 8:00 గంటల లోపు, మధ్యాహ్నం 1:00 గంటల తర్వాత ప్రత్యేక సర్వీసులు అందుబాటులో ఉండాలని, సంబంధిత పోస్టాఫీసుల నుండి జిల్లా కేంద్రానికి ఎస్ఎస్సి పార్శిల్స్ రవాణా కు అవసరమైన బస్సు సౌకర్యం కల్పించాలని విద్యుత్ సరఫరా పరీక్షా కాలంలో ఎటువంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకోవాలని, వైద్య సదుపాయాలు ప్రతి పరీక్షా కేంద్రంలో ప్రథమ చికిత్స కిట్ , అవసరమైన మందులతో పాటు ఏఎన్ఎం సిబ్బంది అందుబాటులో ఉంటారు. పోస్టల్ శాఖ రోజు పరీక్షా మెటీరియల్ పార్శిల్స్‌ను సాయంత్రం 4:00 గంటల వరకు స్వీకరించేలా సూచనలు జారీ చేయాలని, గోప్యమైన వస్తువులు పోస్టల్ మార్గదర్శకాల ప్రకారం సురక్షితంగా సీల్డ్ కవర్లలో పంపిణీ చేయాలని, జిల్లాలో ఎస్ ఎస్ సిపబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా, అవాంఛనీయ ఘటనలు లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ విక్టర్, డీఈవో రాజు, ఇంటర్మీడియట్ అధికారి , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులకు రక్షణ చట్టం వెంటనే తేవాలి

**- బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య**

కోదాడ: ఫిబ్రవరి 16 (తెలంగాణ పత్రిక)



న్యాయవాదులకు రక్షణ చట్టం వెంటనే తేవాలని బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో న్యాయవాదులపై దాడులు నానాటికి పెరుతున్నాయని,వాటిని అరికట్టేందుకు ప్రభుత్వం రక్షణ చట్టం వెంటనే తేవాలన్నారు.అత్తాపూర్ లో ఆఫీసులో ఉన్న అడ్వకేట్ మహమ్మద్ ఖాదీర్ ను కొందరు దుండగులు హత్య చేయడాన్ని ఖండిస్తూ కోదాడ కోర్టులో సోమవారం నాడు న్యాయవాదులు తమ విధులు బహిష్కరించారు.ఈ సందర్భంగా ఉయ్యాల నర్సయ్య మాట్లాడుతూ మొన్ననే స్వప్న,నేడు ఖాదీర్ దాడుల్లో మరణించారన్నారు.నిత్యం ఎక్కడో ఒక దగ్గర దాడులు దౌర్జన్యాలు జరుగుతున్నాయని వీటిని అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఖాదీర్ హత్య కేసులో నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కోర్టు ముందు జరిగిన నిరసన కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నాగుబండి కృష్ణమూర్తి, యడ్లపల్లి వెంకటేశ్వరరావు,కోడూరు వెంకటేశ్వరరావు,రమేష్ బాబు, హుస్సేన్, చలం, కె.మురళి,ధనలక్ష్మి, తమ్మినేని హనుమంతరావు, వి.రంగారావు,రంజాన్ పాషా, పాలేటి నాగేశ్వరరావు, రామిరెడ్డి, గట్ల నర్సింహారావు, రహీం, దావీదు, దొడ్డ శ్రీధర్, బండి వీరభద్రరావు, పాషా,పెద్దబ్బాయ్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట మున్సిపల్ చైర్మన్‌గా మొరిశెట్టి నివేదిత వైస్ చైర్మన్‌గా మహమ్మద్ షఫీ ఉల్లా


తెలంగాణ పత్రిక సూర్యాపేట ఫిబ్రవరి 16



సూర్యాపేట మున్సిపాలిటీలో 48 వార్డులకు గాను 31 స్థానాల్లో గెలిచిన కాంగ్రెస్ తన కౌన్సిలర్లతో పాటు 3 గురు స్వతంత్ర కౌన్సిలర్లను కలుపుకొని చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది వైస్ చైర్మన్ గా మహమ్మద్ షఫీ ఉల్లా లను ఎన్నుకొని సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం పట్టణంలో భారీ ఎత్తున రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొప్పుల వేనా రెడ్డి,డిసిసి అధ్యక్షులు గుడిపాటి నరసయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు అభిమానులు ప్రధాన వీధుల గుండా మున్సిపల్ పాలక వర్గం తో కలసి భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట మున్సిపాలిటీలో ప్రజలు కాంగ్రెస్ ను ఆదరించారని అభివృద్ధి సంక్షేమానికి పట్టం కట్టి సూర్యాపేట మున్సిపాలిటీ హస్తగతం చేశారన్నారు. గత పది ఏళ్లు పాలించిన బిఆర్ఎస్ ప్రజా సమస్యలను గాలికి వదిలిందని అందుకే ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. గత ప్రభుత్వాల్లో జాతీయ రహదారిపై ఉన్న సూర్యాపేట జిల్లా కేంద్రం అన్ని రంగాల్లో వెనుకబడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సూర్యాపేట మున్సిపాలిటీ అన్ని రంగాల్లో ఆదర్శంగా ఉంచి అభివృద్ధిలో నెంబర్ వన్ గా చేస్తామన్నారు. ప్రజాసేవ చేయాలనే కృత నిశ్చయంతో ఉన్న నాయకులకే పార్టీ టికెట్లు కేటాయించిందని అదే తమ అభ్యర్థుల విజయానికి కారణమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లంతా నిబద్ధతతో ప్రజాసేవ కోసం ముందుకు వచ్చారని వారంతా ప్రజల మధ్యలో ఉంటూ ఎప్పుడు ఎలాంటి సమస్య వచ్చిన అండగా ఉంటారన్నారు. సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మొరిశెట్టి నివేదిత లక్షాది ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటూ అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలందరికీ అందిస్తారని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వీధివీధిలో ప్రజలు జననిరాజనాలు పలికారు. సూర్యాపేట మున్సిపాలిటీ హస్తగతం కావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ ఈ విజయం మాజీ మంత్రి దివంగత రాంరెడ్డి దామోదర్ రెడ్డిగారికి అంకితమంటూ నినాదాలు చేశారు. ఈ ఎన్నికల్లో టికెట్ దక్కని నాయకులకు కో ఆప్షన్, రాష్ట్ర స్థాయిలో డైరెక్టర్ పదవులను నియమించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్‌గా కుమ్మరికుంట్ల వేణుగోపాల్ ను అధిష్టానం నియామకం చేశారు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# సింగర్ శిరీష చేతుల మీదుగా 2026 తెలంగాణ పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం సిరిసిల్ల లో సోమవారం ఆత్మీయ వాతావరణంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ పత్రిక ప్రతిష్టను ప్రతిబింబించే విశిష్ట ఘట్టం ఆవిష్కృతమైంది. జిల్లా ప్రతినిధి గూడ రమేష్ రెడ్డి ప్రముఖ గాయని సింగర్ శిరీష ను మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ పత్రిక 2026 సంవత్సర క్యాలెండర్‌ను ఆమె చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన చిన్న సమావేశం ఉత్సాహభరితంగా సాగింది.క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం మాట్లాడిన సింగర్ శిరీష, తెలంగాణ పత్రిక జర్నలిజం ప్రమాణాలను ప్రశంసించారు. సమాజానికి అవసరమైన విషయాలను నిష్పక్షపాతంగా, నిర్భయం గా ప్రజల ముందుకు తీసుకువస్తూ పత్రిక విశ్వసనీయతను సంపాదించుకుందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు, సామాజిక అంశాలపై సమగ్ర కథనాలు ప్రచురించడం ద్వారా పత్రిక ప్రజల మనసులు గెలుచుకుందని ఆమె అన్నారు.తెలంగాణ పత్రిక ఎప్పటికప్పుడు నూతన ఆలోచనలతో ముందుకు సాగుతూ, గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల వరకు ప్రజల గొంతుకగా నిలుస్తోందని ఆమె అభినందించారు. యువతకు స్ఫూర్తినిచ్చే కథనాలు, మహిళా సాధికారతపై ప్రత్యేక కథనాలు, స్థానిక ప్రతిభను వెలుగులోకి తెచ్చే విశేషాలు పత్రిక ప్రత్యేకతగా నిలుస్తున్నాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తెలంగాణ పత్రిక భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. నిజాయితీ, నిబద్ధత, సామాజిక బాధ్యతలతో ముందుకు సాగుతున్న తెలంగాణ పత్రిక రాష్ట్ర మీడియా రంగంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని అభిప్రాయపడ్డారు. క్యాలెండర్ ఆవిష్కరణతో కొత్త సంవత్సరానికి శుభారంభం కలిగిందని, పత్రిక మరింత ప్రజాదరణ పొందాలని ఆకాంక్షించారు.

## బోధన్ మున్సిపల్ చైర్మన్‌గా తూము పద్మా శరత్ రెడ్డి ఎన్నిక



తెలంగాణ పత్రిక : ఫిబ్రవరి 16 బోధన్ మండలం:

బోధన్ పట్టణ పురిపాలక సంఘ చైర్మన్ పదవికి తూము పద్మ శరత్ రెడ్డి. కాంగ్రెస్ అభ్యర్థిగా వైస్ చైర్మన్ గా ఎమ్ఐఎమ్ పార్టీ కౌన్సిలర్ మీర్ ఇలియాజ్ ఎన్నుకోబడ్డారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని సోమవారం రోజు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమక్షంలో జరిపిన ఎన్నికల్లో 38 మందిలో 34 మంది పాల్గొన్నారు. కోరం ఉండటంతో ఎన్నిక నిర్వహించగా, 31 మంది కౌన్సిలర్లు మద్దతు తెలపడంతో సబ్ కలెక్టర్ వికాస్ మహతో కాంగ్రెస్ అభ్యర్థి గా తూము పద్మ ఎన్నికైనట్లు ప్రకటించారు.

## సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక

**- జిందం కళా చక్రపాణి చైర్‌పర్సన్‌గా, దార్ల సందీప్ వైస్ చైర్మన్‌గా ఏకగ్రీవ ఎన్నిక**

**- పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత - జిందం కళా చక్రపాణి**



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16, తెలంగాణ పత్రిక

సిరిసిల్ల మున్సిపాలిటీలో కొత్త పాలకవర్గం ఏర్పాటైంది. సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్‌గా జిందం కళా చక్రపాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే వైస్ చైర్మన్‌గా దార్ల సందీప్ బాధ్యతలు స్వీకరించారు.మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో కౌన్సిలర్ల సమక్షంలో ఎన్నిక ప్రక్రియ పూర్తయింది. కొత్తగా ఎన్నికైన చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని, ప్రజల సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని, పట్టణంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రహదారుల మెరుగుదల పై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు.

## వెబ్ కాస్టింగ్ సెంటర్ ను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16, తెలంగాణ పత్రిక



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ సెంటర్ ను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ సోమవారం పరిశీలించారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్యాలయా ల్లో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ప్రక్రియ కొనసాగుతుండగా, వెబ్ కాస్టింగ్ సెంటర్ ద్వారా పరిశీలించారు.

**వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో పరిశీలన**

అంతకుముందు వేములవాడ మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ నిర్వహించే క్రమంలో కౌన్సిల్ సభ్యులు ప్రమాణ స్వీకార కార్యక్రమం చేపట్టారు. ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ హాజరై సభ్యుల ప్రమాణ స్వీకారాన్ని పరిశీలించారు.

## మెదక్ బల్దియాలో కమలం కాముష్ చేతి దే హవా



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 16 ఫిబ్రవరి

సోమవారం మెదక్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికలు జరిగాయి.బిజెపి సభ్యులు ఇద్దరు ఎన్నిక సమయంలో లేకపోవడంతో 30 మంది సభ్యులలో ఎమ్మెల్యే ఓటుతో కలిపి 16 ఓట్లు కాంగ్రెస్ అభ్యర్థికి రావడంతో కాంగ్రెస్ అభ్యర్థి చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుచుకున్న 14 మంది కౌన్సిలర్లతో పాటు బీఎస్పీ 1, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఎక్స్ అఫీషియో ఓటుతో చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీచేజిక్కించుకుంది.ముందుగా 32 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేపట్టారు. తర్వాత నిర్వహించిన చైర్మన్ ఎన్నికలకు 24వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కానుగు రాధిక మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా 20వ వార్డు కౌన్సిలర్ మన్సూర్ ప్రతిపాదించారు.కాంగ్రెస్ పార్టీ తరఫున 14 మంది కౌన్సిలర్లు ఒక బీఎస్పీ కౌన్సిలర్ ఎక్స్ అఫీషియో సభ్యుడు ఎమ్మెల్యే రోహిత్ రావు చేతులెత్తి బలపరిచారు. కోరం ఉన్నందున వైస్ చైర్మన్ ఎన్నికను ఎన్నికల అధికారులు చేపట్టారు వైస్ చైర్మన్ అభ్యర్థిగా దొంతి నరేష్ గౌడ్ ను అరుణార్థి వెంకట రమణ ప్రతిపాదించారు. తోడుపునూరి శివరామకృష్ణ బలపరిచారు దీంతో వైస్ చైర్మన్ గా దొంతి నరేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .

## “మహిళాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం“



తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 16 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

సత్తుపల్లి మున్సిపాలిటీ ఏర్పడి నాటి నుంచి ఇప్పటికీ వరకు మైనారిటీ వర్గానికి సముచితమైన స్థానం ఎవరు కల్పించలేదు. గత పదేళ్ల పాలనలో మరియు బీఆర్ఎస్ కూడా అవకాశం ఇవ్వలేదు. అధికారం వచ్చిన వెంటనే తమ శైలిని మారిపోతున్న ఈ కాలపు నేతలలా కాకుండా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ తమ వెంట అన్ని కష్టకాలంలో నిలబడిన ఎండీ కమల్ పాషా దంపతులను గుర్తు పెట్టుకొని ఉన్నతమైన స్థానాన్ని కల్పించారు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి గారు ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ గారు సత్తుపల్లి మున్సిపల్ చరిత్ర లో ఎన్నడూ లేని విధంగా చైర్మన్ మరియు వైస్ చైర్మన్ మహిళలకు అవకాశం కల్పించారు! ఇక్కడ ఒక విషయం గమనించాలి..మొట్టమొదటి సారిగా సత్తుపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే , మున్సిపల్ చైర్మెన్ మరియు వైస్ చైర్మన్ లు పదవులలో మహిళలు ఉండడం గమనార్హం మహిలాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నటానికి ఇదే నిదర్శనం. జై మట్టా జై కాంగ్రెస్

## ఆలయ నిర్మాణానికి విరాళాలు అందచేత

- ఎక్కడ లేని విధంగా ఆంజనేయ స్వామి శివుడు ఒకే గర్భగుడిలో



పరకాల/గీసుకొండ/ తెలంగాణ పత్రిక

మండలములోని మచ్చాపూర్ గ్రామ పురాతన భక్త ఆంజనేయ సమేత శివాలయం శిదిలావస్థ చెందగా గ్రామస్థులు ఆలయ పునరనిర్మాణం చేపట్టారు.కాగా గ్రామానికి చెందిన వేల్పుల మమత సురేష్ దంపతులు 14,012.25 రూపాయలు, లక్కర్స్ శ్రీలత రవి కుమార్ దంపతులు. 10,016/- రూపాయలు, పెరుమాండ్ల రమ్య ప్రవీణ్ దంపతులు 10,016/- రూపాయలు ఆలయ చైర్మెన్, శాశ్వత పురోహితులు దూపం మఠశీ రాజు కు 34044.25 రూపాయల నగదును ఆదివారం అందచేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మెన్ శాశ్విత పురోహితులు దూపం మఠం రాజు మాట్లాడుతూ శివుడు, ఆంజనేయ స్వామి ఒకే గర్భగుడిలో ఎక్కడి ఆలయాలలో ఉన్నట్లు ఆనవాళ్లు లేవని అన్నారు. మచ్చాపూర్ గ్రామం లో కాకతీయులు పాలన కొనసాగించిన కాలంలో పాల రాతి శివలింగం తో కూడిన, హనుమాన్ విగ్రహాన్నీ పడమర ముఖ ద్వారంతో ఆలయ నిర్మాణాన్ని చేపట్టినట్లు ఆయన వివరించారు.ఈ కార్యక్రమములో గ్రామస్థులుగటికే నాగరాజు,దూపటి యుగేందర్, పత్తిపాక దామోదర్, వెంకటేశ్వర్లు, మొగసాని రమేష్,మంద రమేష్, బిల్ల చంద్రమౌళి,టప్పకాని యాకయ్య,బిల్ల కోదండ పాణి, కోల సునీల్,న్యాడశీ ప్రశాంత్, వనపర్తి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్గా పద్మ శ్రీకాంత్

- వైస్ చైర్మన్ గా భాగ్యవతి

కామారెడ్డి ,ఫిబ్రవరి 16, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నిక పై గత కొద్దిరోజులుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. మున్సిపల్ నూతన చైర్మన్‌గా పదో వార్డు కౌన్సిలర్ పద్మ శ్రీకాంత్, వైస్ చైర్మన్‌గా మత్తమాల భాగ్యవతి ఎన్నికయ్యారు. సోమవారం మధ్యాహ్నం మున్సిపల్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో కౌన్సిలర్లు వీరిని మెజారిటీతో ఎన్నుకున్నారు. సోమవారం ఉదయం నూతనంగా ఎన్నికైన 12 మంది వార్డు కౌన్సిలర్లు దైవసాక్షిగా పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ ప్రారంభమైంది. చైర్మన్ రేసులో తొలుత మత్తమాల భాగ్యవతి పేరు బలంగా వినిపించినప్పటికీ, చివరి నిమిషంలో రాజకీయ సమీకరణాలు మారాయి. మెజారిటీ కౌన్సిలర్లు 10వ వార్డుకు చెందిన పద్మ శ్రీకాంత్ వైపు మొగ్గు చూపడంతో ఆమె చైర్మన్‌గా ఎంపికయ్యారు. అదే సమయంలో మత్తమాల భాగ్యవతిని వైస్ చైర్మన్‌గా ఎన్నుకుంటూ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తన ఎక్స్-అఫీషియో ఓటును వినియోగిం చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిపత్యం ప్రదర్శించడంతో పద్మ శ్రీకాంత్, భాగ్యవతిల ఎన్నిక లాంఛనమైంది. వీరి ఎన్నికను రిటర్నింగ్ అధికారి అధికారికంగా ప్రకటించగానే మున్సిపల్ కార్యాలయం వెలుపల కాంగ్రెస్ శ్రేణులు బాణసంచా కాల్చి, మిఠాయిలు పంపిణీ చేస్తూ భారీ ఎత్తున సంబరాలు జరుపుకున్నారు.

# అనైతిక పొత్తుతో మెదక్ బల్దియాలో కాంగ్రెస్, బిజెపి, బీఎస్పీ

- మెదక్ ప్రజలను మరోసారి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ.
- అధికారంలో లేకున్నా 15 సీట్లు గెలిచాం
- అధికార పార్టీ కన్నా ఒక్క సీట్ బిఆర్ఎస్ కె వచ్చింది.
- ఢిల్లీలో కాంగ్రెస్, బిజెపి పార్టీలకు వైరము
- బిఆర్ఎస్ పార్టీ ఓటు వేసి కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించినందుకు ప్రజలకు కృతజ్ఞతలు.
- మాజీ డిప్యూటీ స్పీకర్ ,బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 16 ఫిబ్రవరి

ఢిల్లీలో కాంగ్రెస్, బిజెపి పార్టీలకు వైరమున్న మెదక్ బల్దియాలోకాంగ్రెస్ ,బిజెపి, బీఎస్పీ సహకరించుకోవడం. అనైతిక చర్య అని మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. సోమవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు . నిత్యం కాంగ్రెస్, బిజెపి నాయకులు ఒకరిపై ఒకరు దుమ్మెత్తు పోసుకుంటూ మెదక్ మున్సిపల్ పోరులో ఇరు పార్టీలు సహకరించుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. మరోసారి మెదక్ ప్రాంత ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని చెప్పారు. అభివృద్ధి పేరుతో ఎన్నికల రాగానే ఇష్టం వచ్చిన వాగ్దానాలు చేస్తూ ప్రజలను ప్రలోభ పెడుతుందని గుర్తు చేశారు. ఎన్నికల్లో మద్యం ,డబ్బు ఏరులై పారిన ప్రభుత్వ అధికారులు, పోలీస్ శాఖ పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఎన్నికల్లో అభ్యర్థులపై అట్రాసిటీ కేసులు నమోదు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అభ్యర్థులను ప్రచారం చేయనీయకుండా చేశారని , కేవలం అధికారం కోసమే కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని ఆరోపించారు. ప్రజలు గమనిస్తున్నారని , బిఆర్ఎస్ పై నమ్మకాన్ని ఉంచి కాంగ్రెస్ కన్నా అధిక స్థానాలు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే సమయంలో మెదక్లో అవినీతి జరగకుండా చూసే బాధ్యత కౌన్సిలర్ల పై ఉందని, వారికి బి ఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కెసిఆర్ ఆదేశాల మేరకు మెదక్ లో బిఆర్ఎస్ పార్టీ గట్టిగా పని చేసిందని అందుకే ప్రజలు ఆదరించి కాంగ్రెస్ కన్నా పెద్ద మెజార్టీతో సభ్యులను గెలిపించాలని పేర్కొన్నారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మెదక్ పట్టణాభివృద్ధి కి కృషి చేస్తామన్నారు. మున్సిపల్ శాఖలో ఏ అవినీతి జరిగిన భయపడకుండా ప్రజల ముందు ఉంచుతామని తెలిపారు. ప్రజలకు ఏ అవసరం వచ్చినా బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ తీర్పును శిరసా వహించి ప్రజల కోరిక మేరకు పని చేస్తామని తెలిపారు. అనంతరం మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ మాట్లాడుతూ.... కెసిఆర్ , హరీష్ రావు మెదక్ గురించి ముందే చెప్పారని, మెదక్ లో రౌడీయిజం నడుస్తుందని నివారించాలంటే బలంగా ప్రజలను ఏకం చేయాలని అన్నారని గుర్తు చేశారు. వార్డులో తిరుగుతుంటే ప్రజలే బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీని ప్రజలు గుండెల్లో పెట్టుకొని చూస్తారని వారికి తగ్గట్టుగా అభివృద్ధి మరియు వారికున్న సమస్యలపై పోరాటం చేయాలని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి మాట్లాడుతూ... విపరీతమైన డబ్బులు , మద్యం పంచడంలో కాంగ్రెస్ పార్టీ ముందుందని అన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలపై అధికార పార్టీ పోలీస్ అధికారులతో ఒత్తిడి చేసి ఓట్లను దెబ్బతీయాలని ఆలోచన చేసిందని , అలాంటి పట్టించుకోకుండా ప్రజలు స్పష్టంగా బిఆర్ ఎస్ పార్టీకి మెజార్టీ ఇచ్చారని పేర్కొన్నారు. అట్రాసిటీ కేసుల పోలీస్ అధికారులు పెట్టడం సమంజసం కాదని అన్నారు. అధికార పార్టీకి పోలీసు అధికారులు ఇంతగా సహాయం చేయడం ఎక్కడ చూడలేదని విమర్శించారు. ప్రజలు విశ్వసించి కాంగ్రెస్ కన్నా ఎక్కువ మెజార్టీతో కౌన్సిలర్లను గెలిపించడం కాంగ్రెస్ కు బుద్ధి చెప్పినట్లేనని అన్నారు. ప్రజలు మనపై ఉంచిన విశ్వాసాన్ని మరింత పెంచుతూ మెదక్ మున్సిపల్ లో ప్రతిక్షణం అభివృద్ధి పై పోరాటం చేయాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు విశ్వసించి పూర్తి మెజార్టీతో బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని స్థానిక ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ప్రజలు తీర్పియడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో కెసిఆర్ సూచన మేరకు హరీష్ రావు, పద్మాదేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ పనిచేస్తుందని తెలిపారు. కంఠరెడ్డి. తిరుపతి రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మెదక్ ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని అన్నారు. మెదక్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఆగడాలను గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ పక్షాన నిలబడతారని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులుతోపాటు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ లు రాజవ్వ,లలిత, స్వరూప, గంగామణి,జుబెర్ అహ్మద్, అనీస్ ఫాతిమా, సంధ్య, రాజశేఖర్, మహమ్మద్ గౌస్, శృతి,సోహెల్ మోహిద్దీన్, దీపక్, రాణి,ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా రంగాన్ని పరిరక్షించాలి

- 2026 రాష్ట్ర బడ్జెట్లో విద్యకు 20% కేటాయించాలి.
- విద్యా రంగాన్ని మరింత నష్టపరిచే రేషనలైజేషన్ జీవోను రద్దు చేయాలి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16 (తెలంగాణ పత్రిక):



తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ , కార్పొరేట్ కళాశాలల, పాఠశాలల కట్టడి జరుగుతుందని విద్యా రంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉందని, విద్య నిర్లక్ష్యానికి గురైందని వక్తలు అభిప్రాయపడ్డారు. రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు కనీసం 20% నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ, వేలాది పాఠశాలలను, కళాశాలలను మూసివేతలకు గురి చేసే రేషనలైజేషన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సుంచు నరేందర్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసమావేశాన్ని టి పి టి ఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన వక్తలు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో రాష్ట్రంలో ప్రైవేట్ , కార్పొరేట్ కళాశాలల, పాఠశాలల కట్టడి జరుగుతుందని విద్యా రంగానికి భారీ బడ్జెట్ కేటాయింపుల వలన ప్రభుత్వ విద్యారంగం బలోపేతమై అందరికీ సమానమైన, శాస్త్రీయమైన, ఉచిత విద్య అందుతుందని ఆశించి తెలంగాణ రాష్ట్రాన్ని కొట్లాడి సాధించుకుంటే విద్య నిర్లక్ష్యానికి గురైందన్నారు. వేల సంఖ్యలో ప్రభుత్వ బడులు మూతకు గురికావడం జరిగిందని, విద్యాప్రమాణాలు పడిపోయినవని, కార్పోరేటీకరణ కారణంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో విద్యార్థుల సంఖ్య క్రమేపి తగ్గిపోతుందని, దేశంలోనే తెలంగాణ రాష్ట్రం విద్యా రంగంలో అట్టడుగు స్థాయికి దిగజారిందన్నారు. అంగన్వాడీల నుండి విశ్వవిద్యాలయాల వరకు ఖాళీ పోస్టులు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయని... విశ్వవిద్యాలయాల్లో బోధనా సిబ్బంది లేక ఉన్నత విద్య నిర్లక్ష్యానికి గురవుతున్నదన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో ఇవన్నీ సరి చేస్తామని విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్లో 15 శాతం కేటాయిస్తామని చెప్పి, రైజింగ్ తెలంగాణ, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, స్కిల్ యూనివర్సిటీ లాంటి మాటలతో ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నా రన్నారు. ఆకునూరి మురళి, కేశవరావు విద్యా కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ దేశాన్ని మరింత అసమానతలకు గురిచేసే అశాస్త్రీయమైన నూతన విద్యా విధానాన్ని (ఎన్ఈపీ 2020) చాపకింద నీరులా అమలు చేయడానికి ప్రయత్నం జరుగుతుందన్నారు. కార్పోరేటు శక్తుల ప్రయోజనాల కోసం పాకులాడే పాలకుల ను ప్రాతినిధ్యాలతో ఒప్పంచలేమని, విద్యారంగ ఉద్యమం నిర్మించి ప్రజలు తమ ప్రయోజనాల కోసం ప్రభుత్వాలను బలంగా డిమాండ్ చేసినప్పుడు మాత్రమే అందరికీ సమానమైన, శాస్త్రీయమైన ఉచిత విద్య లభ్యమవుతుందని రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడిన వక్తలు అభిప్రాయపడ్డారు. శాస్త్రీయదృక్పథం లేని, లౌకిక విలువలకు తావులేని, చరిత్రపాఠ్యాంశాలను వక్రీకరించే నూతన జాతీయ విద్యా విధానం ఎన్ఈపీ-2020 రద్దు చేయాలన్నారు. హేతుబద్ధీకరణ పేరట పాఠశాలల మూసివేతను, పాఠశాలల విలీన ప్రక్రియని నిలిపివేయాలని, ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించకుండా విద్యలో నాణ్యతకోసం చర్యలు చేపట్టాలని, కేంద్రప్రభుత్వం బడ్జెట్లో విద్యారంగానికి కనీసం పదిశాతం నిధులు, తెలంగాణ రాష్ట్రం 2026 బడ్జెట్ లో కనీసం 20 శాతం కేటాయించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రౌండ్ టేబుల్ సమావేశం ఏకాభిప్రాయంగా తీర్మానం చేసిందని... ఇట్టి రౌండ్ టేబుల్ సమావేశం లో సోషల్ డెమోక్రటిక్ ఫెడరేషన్ అధ్యక్షులు పోచబోయిన శ్రీహరి, సిఐటియు రవి కుమార్, డిబిఎఫ్ మెట్ల శంకర్, పిడిఎస్యూ జాతీయ నాయకులు ఎస్.వి.శ్రీకాంత్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దేవులపల్లి రమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అభిషేక్ భాను,జాయింట్ సెక్రటరీ సంతోష్, యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వలి అహ్మద్, ఎస్టిటియూ జిల్లా అధ్యక్షులు శ్రీరాం శ్రీనివాస్, పెన్షనర్ సంఘాల నుండి బిక్షపతి, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సత్తయ్య, ఉపాధ్యాయ సంపాదక వర్గ సభ్యులు కనకయ్య,విద్యా పరిరక్షణ కమిటి అసోసియేట్ అధ్యక్షులు రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కిష్టయ్య, అదనపు ప్రధాన కార్యదర్శి ఎల్లయ్య, ఉపాధ్యాయులు, అజీజ్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ను సన్మానించిన మాజీ జెడ్పిటిసి

కామారెడ్డి,ఫిబ్రవరి 16 ,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్‌గా ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ఎన్నికైనందున జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సలహాదారుషబ్బీర్ అలీ నివాసంలో సోమవారం దోమకొండ మండల మాజీ జడ్పిటిసి తీగల తిరుపాల్ గౌడ్ మర్యాదపూర్వక కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలి పారు. వారి వెంట దోమకొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సీతారాం మధు డైరెక్టర్ గోపాల్ రెడ్డి, కామారెడ్డి జిల్లా బీసీ సంఘం నాయకులు నీల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# స్వరాష్ట్ర కలను సాకారం చేసిన వ్యక్తి కేసీఆర్ మాజీ ఎంపీ నామ

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 16 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

అభివృద్ధి సంక్షేమానికి చిరునామా కేసీఆర్ నాయకత్వం – మాజీ ఎంపీ నామ జననేత కేసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు – మాజీ ఎంపీ నామ తెలంగాణ స్వరాష్ట్ర కలను నిజం చేసి, సాధించుకున్న తెలంగాణను యావత్ దేశానికి అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపిన గొప్ప నాయకుడు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు అని పేర్కొన్నారు. మంగళవారం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషి చేయడమే కాకుండా, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన మహానేత కేసీఆర్ అని కొనియాడారు. రైతుల సంక్షేమానికి రైతుబంధు, రైతుబీమా పథకాలతో ఆర్థిక భరోసా కల్పించారని, సాగునీటి ప్రాజెక్టుల ద్వారా వ్యవసాయ రంగానికి కొత్త ఊపునిచ్చారని పేర్కొన్నారు. పేదల కోసం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకం, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలతో ఆడబిడ్డల భవిష్యత్తుకు భరోసా ఇచ్చారని అన్నారు. ఆరోగ్య రంగంలో కేసీఆర్ కిట్, ఆరోగ్యశ్రీ పథకాల ద్వారా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించారని తెలిపారు. విద్యారంగంలో గురుకులాలు, రెసిడెన్షియల్ స్కూళ్ల విస్తరణ ద్వారా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించారని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇరవై నాలుగు గంటల విద్యుత్, మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించి, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచారని కొనియాడారు. అలాగే, పరిశ్రమల స్థాపన, పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక సదుపాయాల అభివృద్ధిలో తెలంగాణను దేశంలో అగ్రగామిగా నిలిపారని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలోనూ



కేసీఆర్ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. కేసఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని సేవలు అందించిన కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని నామ నాగేశ్వరరావు ఆకాంక్షించారు. భవిష్యత్తులోనూ ప్రజల సంక్షేమం కోసం భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింత ప్రగతి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## క్రీస్తు ప్రేమ నిరంతరము ఉండును. నా మందిరము సమస్త జనులకు ప్రార్థనా మందిరము

– రఘునాథపాలెం సి.ఎస్.ఐ సెయింట్ తోమస్ చర్చిని ప్రారంభించిన డోర్నకల్ అధ్యక్ష మండల పీఠాధిపతులు ది రైట్ రెవరెండ్ డాక్టర్

– బిషప్ కె. పద్మారావు

ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఫిబ్రవరి 16 (తెలంగాణ పత్రిక)

ఖమ్మం జిల్లా రఘునాథ పాలెం మండలం: రఘునాథపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీఎస్ఐ సెయింట్ థామస్ చర్చి నూతన మందిరాన్ని డోర్నకల్ అధ్యక్ష మండల పీఠాధిపతులు ది రైట్ రెవరెండ్ డాక్టర్. కోడిరెక్కల పద్మారావు బిషప్ ప్రారంభించారు. ముందుగా చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమం లో సిఎస్ఐ సంఘ సభ్యులు రఘునాథపాలెం గ్రామ శివారు నుండి డోర్నకల్ బిషప్ ను ఊరేగింపుతో మేళ్ల తాళాలతో ఘనస్వాగతం పలికి మందిరంలోనికి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో మందిర ప్రారంభకులు డోర్నకల్ పీఠాధిపతులు కే. పద్మారావు మాట్లాడుతూ క్రీస్తు ప్రేమ నిరంతరం ఉండును నా మందిరము సమస్త జనులకు ప్రార్థన మందిరము అనబడును. ఆయన సూచించిన ప్రేమ మార్గమే ప్రపంచ దేశాలు శాంతియుతంగా సామరస్యంగా వర్ధిల్లుతున్నాయని ఈ మందిర నిర్మాణములో భాగస్వామ్యులైన ప్రతి కుటుంబములు ప్రభువు ఎల్లవేళలా జీవించాలని ప్రార్థించారు. సంఘ సభ్యులను ఇంత గొప్ప మందిరం నిర్మించడం అది దేవుని ప్రేమకే సాధ్యమవుతుందని అందరూ క్రీస్తు ప్రేమ చూపించిన మార్గములో అందరూ నడవాలని శాంతియుత మార్గంలో జీవించాలని వర్ధిల్లాలని బిషప్ ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో రఘునాథ పాలెం సిఎస్ఐ చర్చ్ పాస్టర్ రెవరెండ్ గోనె జయ ప్రతాప్, ఫాస్ట్రేట్ సెక్రటరీ ఈర్జాల లలిత రాజు, ఫాస్ట్రేట్ ట్రెజరర్ ఈర్జాల మురళి, డోర్నకల్ డయోసిస్




కమిటీ నెంబర్ రెంటాల ప్రసాద్, ఈర్జాల కృష్ణ సండే స్కూల్ సెక్రటరీ, ఈర్జాల అశోక్ గ్రూప్ మెంబర్, అంతోటి శివ కుమార్, యూత్ సెక్రటరీ కొట్టే నరేష్, అంతోటి జాకబ్ బుచ్చయ్య, కొట్టే సామ్యూల్, స్త్రీల మైత్రి సభ్యులు కొనకంచి రత్నాబాయి, కోడిరెక్కల కవిత, పేరం మిన్నెమ్మ, గ్రామ నాయకులు కందుల వెంకటేశ్వర్లు, అంతోటి రమేష్, కొట్టే రాజు, ఖమ్మం జిల్లాలో వివిధ సిఎస్ఐ సంఘ పాస్టర్లు, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో రఘునాథపాలెం మండల వివిధ రాజకీయ పార్టీ నాయకులు మాజీ మంత్రి వ్యక్తిగత సహాయకులు చిరుమామిళ్ల రవి కిరణ్, మద్దినేని వెంకటరమణ, కోయచలక మాజీ సర్పంచ్ మాదంశెట్టి హరిప్రసాద్, నున్న వెంకటేశ్వర్లు, రఘునాథపాలెం నాయకులు తాత రఘురాం, బోయిన వెంకట నరసయ్య, అల్లిక సీతయ్య, గ్రామ సర్పంచ్ కృష్ణారావు తదితరులు చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## రాయికల్ పీఠం దక్కించుకున్న బిఆర్ఎస్ చైర్మన్ గా కట్కం రవీందర్, వైస్ చైర్ పర్సన్‌గా తురగ సౌజన్య

రాయికల్ ఫిబ్రవరి 16(తెలంగాణ ప్రతిక)

జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపల్ ఎన్నికలు బీజేపీ ఐదు వార్డులు గెలిచి అతిపెద్ద పార్టీగా నిలిచినా.. బీఆర్ఎస్(3), కాంగ్రెస్ (3), స్వతంత్ర (1) సభ్యుల కూటమి మెజారిటీ సాధించి పాలక మండలిని తమ ఆధీనంలోకి తీసుకుంది. దీంతో రాయికల్ మున్సిపల్‌పై బీఆర్ఎస్ జెండా ఎగిరింది. మున్సిపల్ కార్యాలయంలో ఎలక్షన్ ప్రత్యేక అధికారి గౌతమ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగార్జున, ఎలక్షన్ జోన్ ఇంచార్జ్ అభయ రాజు కౌన్సిలర్ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించి అనంతరం చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ పదవికి బీఆర్ఎస్ తరఫున రెండవ వార్డు కౌన్సిలర్ కట్కం రవీందర్‌ను ప్రతిపాదించారు. నాల్గవ వార్డు కౌన్సిలర్ తురగ సౌజన్య ప్రతిపాదించగా.. ఏడవ వార్డు కౌన్సిలర్ ఎలిగేటి లతిక బలపరిచారు. బీజేపీ తరఫున 12వ వార్డు కౌన్సిలర్ కల్లెడ ధర్మపురిని కూనారపు మానస ప్రతిపాదించగా.. తోపరపు ప్రశాంతి బలపరిచారు. వైస్ చైర్మన్ పదవికి బీఆర్ఎస్ నుంచి నాల్గవ వార్డు కౌన్సిలర్ తురగ సౌజన్యను ప్రతిపాదించగా.. ఎలిగేటి లతిక బలపరిచారు. బీజేపీ తరఫున 11వ వార్డు కౌన్సిలర్ పుర్రె శ్రీధర్‌ను తోపరపు ప్రశాంతి ప్రతిపాదించగా.. వేముల మౌనిక బలపరిచారు. ఎన్నికల అనంతరం కాంగ్రెస్, స్వతంత్ర కౌన్సిలర్లు బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతు ప్రకటించడం కీలకంగా మారింది. అనంతరం బీఆర్ఎస్‌కు లభించడంతో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు ఖరారయ్యాయి. తదనంతరం జరిగిన కార్యక్రమంలో కట్కం రవీందర్ మున్సిపల్ చైర్మన్‌గా, తురగ సౌజన్య వైస్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు.




నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం కట్కం రవీందర్ మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధి, పారిశుధ్య సమస్యల పరిష్కారం, తాగునీటి సరఫరా, రహదారుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. కూటమి సహకారంతో పారదర్శక పరిపాలన అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ పరిణామాలతో రాయికల్ పట్టణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలు ఏర్పడ్డాయి. ఇకపై కూటమి సమన్వయం, అభివృద్ధి పనుల అమలుపై పట్టణ ప్రజల్లో ఆసక్తి నెలకొంది. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా రూరల్ సిఐ సుధాకర్, రాయికల్ ఎస్ఐ సుధీర్ రావు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.

## మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన చిలుకూరి సుధా బాలుకి అభినందనలు తెలిపిన బీసీ జేఏసీ

– జనరల్ స్థానంలో బిసి ని చైర్మన్ గా ఎన్నుకున్నందుకు కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు ఇది బీసీల విజయం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగం గౌడ్

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 16:(తెలంగాణ పత్రిక):–

జనరల్ స్థానమైన మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా బీసీలకు అవకాశం కల్పించినందుకు కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ తెలిపారు. ఈరోజు మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన చిలుకూరి సుధా బాలు గారిని మున్సిపల్ కార్యాలయంలో కలిసి బీసీ జేఏసీ నాయకులు అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా లింగమ్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అన్న మాటకు కట్టుబడి మిర్యాలగూడ మున్సిపాలిటీ జనరల్ మహిళకు రిజర్వ్ అయిన దానిని బీసీలకు కేటాయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ రఘువీరా రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇది బీసీల విజయమని లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు, ముదిరాజ్ మేకల శ్రీనివాస్, బీసీ యువజన పట్టణ కార్యదర్శి ధోనెటి శేఖర్, బీసీ యువజన నాయకులు ఎస్పీ నాయుడు రాంబాబు యాదవ్, కొత్త వెంకట్, దుర్గయ్య, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



## మహాశివరాత్రి రోజున శంభో శంకరునికి సమర్పించిన వస్త్రంను టిఎల్ యువసేన అధినేత తూడి లచ్చన్నకు సన్మానం

– వికలాంగుల సంఘం అధ్యక్షులు ఓదెల నరేష్ భక్తితో సమర్పణ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16, తెలంగాణ పత్రిక



కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్, టిఎల్ యువసేన అధినేత తూడి లచ్చన్న మీద ప్రేమభిమానంతో, శివరాత్రి రోజున శంభో శంకరునికి సమర్పించిన వస్త్రంను తూడి లచ్చన్నకు సన్మానించారు. గంగాధరలోని తూడి లచ్చన్న ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి, స్వామివారి వస్త్రమును సన్మానించిన ఓదెల నరేష్, రానున్న మరి కొద్దీ రోజుల్లోనే మంచి భవిష్యత్తు తూడి లచ్చన్నకు ఉందని కోరుకున్నారు.

## మల్కాజ్గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 16 తెలంగాణ పత్రిక

మల్కాజ్ గిరి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, కుమార స్వామి, ఎస్. ఏ. రహీమ్, మురళి పంతులు, వంజరి ప్రవీణ్, శంకర్ బాబు, సాయి రెడ్డి, వెంకట్ రాజు, జి.వి. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శివ నామస్మరణతో మార్మోగిన శివాలయం.



ఏటూరునాగారం, ఫిబ్రవరి 16 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

ఓమ్ నమఃశివాయ హర హర మహాదేవ శివరాత్రి నామస్మరణతో మార్మోగిన శివాలయ ప్రాంగాణం రామన్నగూడెం గంగా నది తీరాన ఉన్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం లో కమిటీ వారు ఏర్పాటు చేసిన శివరాత్రి కళ్యాణ మహోత్సవ ఉత్సవం భక్తులను ఆకట్టుకుంది,తెల్లవారు జామున గంగా నది స్నానం అనంతరం పూజ , అభిషేఖల కార్యక్రమాలకు అధిక సంఖ్యలో హాజరైన అశేష భక్త జనుల రద్దీతో ఆలయ ప్రాంగణం అంత పండుగ వాతావరం నెలకొంది.సాయంత్రం స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి చుట్టూ పక్కల గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఉమా రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణాన్ని భక్తి శ్రద్ధతో పూజలు చేసి జగహరణ పూజలతో తిలకించారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శోభాయాత్ర లో గ్రామంలో మరోసారి పండుగ వాతావరణం ఏర్పడింది. డప్పు చప్పుళ్ళ మధ్య శివనామ స్మరణతో మహిళలందరూ హారతులతో ఎదురొచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.

## ములుగు మున్సిపాలిటీ చైర్మన్ గా చింతనిప్పుల చంద్ర కళ, వైస్ చైర్మన్ గా ఆసియా షాహిన్ ఎన్నిక.



ఏటూరునాగారం,ఫిబ్రవరి 16 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు ఎన్నిక నిర్వహించిన అధీకృత అధికారి ములుగు పురపాలక సంఘం మరియు రాజస్వ మండల అధికారి ఎన్. వెంకటేష్. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు 20 మంది కౌన్సిలర్‌లతో ఆర్డీవో వెంకటేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. 06 వ వార్డు కౌన్సిలర్ ములుగు మున్సిపాలిటీ చైర్మన్ గా చింతనిప్పుల చంద్ర కళ, 14వ వార్డు కౌన్సిలర్ వైస్ చైర్మన్ గా ఆసియా షాహిన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎక్స్ అఫిషియో మెంబర్ మరియు పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క హాజరయ్యారు. మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు గంగాధర్ పర్యవేక్షించారు.

## ప్రవీణ్ ఎంక్లేవ్ లో 35 లక్షలతో నూతన సిసి రోడ్డు పనులు ప్రారంభం

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 16 తెలంగాణ పత్రిక

కాప్రా డివిజన్ పరిధిలోని ప్రవీణ్ ఎన్‌క్లేవ్‌లో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘనంగా ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సీసీ రోడ్ నిర్మాణానికి రూ.35 లక్షల అంచనా వ్యయంతో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాలనీల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం అని రోడ్డు నిర్మాణంతో స్థానిక ప్రజలకు రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని తెలిపారు. కాలనీ ప్రజలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునిఅభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు బైరీ నవీన్ గౌడ్ కాలనీ అధ్యక్షురాలు లత కార్యదర్శి మహేష్, రాఘవేందర్, ఠాకూర్, గోపీకృష్ణ, రాహుల్, జగన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సంక్షేమానికి పెద్దపీట

**- పల్లుతండా సర్పంచ్ రమేష్ నాయక్**



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) ఫిబ్రవరి 16

గ్రామీణ,గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం అనేక పథకాలను రూపొందించి మహిళ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పల్లుతండా సర్పంచ్ సభావట్ రమేష్ నాయక్ అన్నారు.సోమవారం వెల్దండ మండలం పల్లుతండా లో ఇందిర మహిళా శక్తి భవన నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్బంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అనేక అభివృద్ధి పథకాలను గ్రామీణ ప్రాంతాలకు అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్,ఉప సర్పంచ్ అనిత పంతు,మాజీ సర్పంచ్ బక్య నాయక్,వార్డు సభ్యులు గోపాల్ నాయక్,, వెంకటయ్య, భీమా, శాంతి అంజ్య, కష్ణ,సంతోష్, శ్రీను, గ్రామ కార్యదర్శి వనజ,పంచాయతీరాజ్ ఏఈ సురేందర్ రెడ్డి, గ్రామ పెద్దలు ధర్మనాయక్,గోపాల్,జైపాల్, బక్క, శంకర్, నాను, వెంకటయ్య, సందీప్, మెట్ రమేష్,మున్య,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## షాట్ ఫోర్స్ క్రికెట్ టోర్నమెంట్‌ని ప్రారంభించిన పరమేశ్వర్ రెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 16 తెలంగాణ పత్రిక

చిలకనగర్ డివిజన్ ఆదర్శనగర్ లో రెబల్ యూత్ నిర్వహించిన స్టార్ ఫోర్స్ క్రికెట్ టోర్నమెంట్ ని టస్ వేసి ప్రారంభించిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి చిలకనగర్ డివిజన్ లోని శివరాత్రి పర్వదినాన రెబల్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ పరమేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ ఉదయ భాస్కర్, కే రఘు, చిలకనగర్ డివిజన్ ఇంచార్జ్ ఆకిటి ఆగం రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, రాజేష్ ముదిరాజ్, మహేంద్ర ముదిరాజ్, మొయినుద్దీన్, మంచాల రఘు, శ్రీరాములు,నవకాంత్ రెడ్డి,తేజ,కిరణ్ ఇతరులు పాల్గొన్నారు

# కోదాడ మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం

**- చైర్‌పర్సన్‌గా ఎర్నేని కుసుమ బాబు, వైస్ చైర్మన్‌గా దేవరపల్లి మల్లీశ్వరి**
**ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పర్యవేక్షణలో ఏకగ్రీవ ఎన్నిక**

కోదాడ : ఫిబ్రవరి 16(తెలంగాణ పత్రిక)




కోదాడ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల పర్వం సోమవారం లాంఛనంగా ముగిసింది. అంచనాల ప్రకారమే కోదాడ పురపాలక పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. హైదరాబాద్ శిబిరం నుంచి కౌన్సిలర్లతో కలిసి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి స్వయంగా బస్సులో మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. 35 మంది కౌన్సిలర్లు ఉన్న మున్సిపాలిటీలో చైర్‌పర్సన్ పదవికి ఎర్నేని కుసుమ పేరును కందుల కోటేశ్వరరావు ప్రతిపాదించగా, షఫీ బలపరిచారు. వైస్ చైర్మన్ పదవికి దేవరపల్లి మల్లీశ్వరి పేరును కొల్లా కోటిరెడ్డి ప్రతిపాదించగా, షాబుద్దీన్ బలపరిచారు. ఇతర అభ్యర్థులు ఎవరూ పోటీలో లేకపోవడంతో వీరి ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఆర్డీఓ సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవిలు ప్రకటించి, ప్రమాణ స్వీకారం చేయించారు. పట్టణ అభివృద్ధికి పాలకవర్గం సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి పట్టణ సీఐ శివశంకర్ ఆధ్వర్యంలో పోలీసుల బందోబస్తు మధ్య ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా సాగింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల నాయకత్వంలో కోదాడను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతాం అని నూతన చైర్‌పర్సన్ ధీమా వ్యక్తం చేశారు.ఎన్నికల అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్లకు అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అనంతరం నాయకులు కార్యకర్తల కు మిఠాయిలు పంపిణీ చేసుకొని బాణాసంచా కాల్చి సంబరాలు ఘనంగా నిర్వహించారు.

# ఏదులాపురం మున్సిపాలిటీ ప్రజలకు ధన్యవాదములు

**- చైర్మన్ అనిత**

ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఫిబ్రవరి 16 (తెలంగాణ పత్రిక)




ఖమ్మం: ఏదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా పోకబత్తిని అనిత ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మాట్లాడుతూ ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినిగా అత్యధిక మెజారటీతో నన్ను గెలిపించిన 23వ వార్డు ప్రజలకు నాపై నమ్మకంతో నన్ను చైర్ పర్సన్ పదవి అవకాశం కల్పించిన పెద్దలు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుకు, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు నా ఎన్నికను ఆమోదించి సహకరించిన నాతోటి విజేతలకు నా గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన కాంగ్రెస్ కార్యకర్తలకు బంధువులు స్నేహితులు శ్రేయోభిలాషులకూ ప్రతీ ఒక్కరికీ పేరు పేరున నా హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నేను ఈ పదవిని అలంకారంలా కాకుండా భాధ్యతగా భావిస్తున్నాను. నేను రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి రాకున్న నిరుపేద సాధారణ మధ్యతరగతి కుటుంబాల స్థితిగతులను చాలా దగ్గరుండి చూశాను. నాకు ప్రజలిచ్చిన ఈ సదవకాశాన్ని శక్తివంచన లేకుండా మన ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి పాటుపడి అభివృద్ది చెందిన ఖమ్మం పట్టణానికి దీటుగా అభివృద్ధి చేయడానికి ప్రజాప్రభుత్వం అందించే ప్రతీ సంక్షేమం రాయితీలను రోడ్లు డ్రైనేజీలు విద్యుత్ డంపింగ్ యార్డు తదితర అన్ని పనులు విజయవంతంగా కృషి చేయడానికి తాను అందుబాటులో ఉంటానని ఏదులాపురం మున్సిపాలిటీకి కృషి చేస్తానని భారత రాజ్యాంగం బద్దంగా నాకు ఈ అవకాశం దక్కిందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంతో కృషి చేస్తానని పొకబత్తిని అనిత అన్నారు

# దళితులను రక్షించెందుకే జాతీయ ఎస్సీ కమిషన్

**- రాజేష్ హత్య కేసు పై జాతీయ ఎస్సీ కమిషన్ అధికారులపై ఆగ్రహం**
**- కర్ల రాజేష్ హత్య కేసు పై చార్జ్ షీట్ ఎందుకు వేయలేదు**
**- సీఐ తో పాటు వెంటనే ఎస్పై ని సస్పెండ్ చేయాలి**
**- రాజేష్ డెడ్ బాడీ ని రీపోస్టుమార్టం చేయాలి**
**- కమిషన్ ప్రశ్నలకు సమాధానం ఇవ్వకపోతే ఎస్సీ ఎస్టీ సెక్షన్ 4 ప్రకారం అధికారులు అందరికీ చర్యలు తప్పవు**
**- రాజేష్ తల్లి కి ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలన్నీ వర్తింపజేయాలి**
**- జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ స్పష్టం**

కోదాడ : ఫిబ్రవరి 16 (తెలంగాణ పత్రిక)



దళితులను రక్షించేందుకు జాతీయ ఎస్సీ కమిషన్ నిరంతరం కృషి చేస్తుందని కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ స్పష్టం చేశారు. సోమవారం కోదాడ పట్టణంలో ఇటీవల పోలీసు లాక్ అప్ డెత్ కు గురైన కర్ల రాజేష్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా రాజేష్ తల్లి లలితమ్మతో రాజేష్ మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ నుండి మంజూరైన పెన్షన్ పత్రాన్ని జిల్లా కలెక్టర్ నందలాల్ పవర్,అడిషనల్ డీజీ చౌహాన్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ సమక్షంలో అందజేశారు. అనంతరం కోదాడ ఆర్డీవో కార్యాలయంలో ఉన్నత స్థాయి అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కేసు వివరాలను అధికారులతో దర్యాప్తు చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కర్ల రాజేష్ కేసు పత్రికల్లో చూసి ఎస్సీ కమిషన్ సుమోటో కింద కేసు నమోదు చేసిందన్నారు. కమిషన్ కేసులో ప్రవేశించిన అనంతరం ఎఫ్ఐఆర్ చేశారని అంతకుముందు జరగలేదన్నారు. రాజేష్ మృతి పై నేటి వరకు ఛార్జ్ షీట్ ఎందుకు వేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసులో బాధ్యులైన సిఐని సస్పెండ్ చేయడమే కాదు ఎస్పైని వారం రోజుల్లో సస్పెండ్ చేయాలని అడిషనల్ డీజీ,జిల్లా ఎస్పీని ఆదేశించారు. పది రోజుల్లో రీ పోస్టుమార్టం చేసి నివేదికను అందించాలని ఆదేశించారు. జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ సెక్షన్ 4 ప్రకారం కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా అధికారులు జవాబు ఇవ్వకపోతే నిర్లక్ష్యపు చట్టం ప్రకారం సస్పెన్షన్ తో పాటు ఆరు నెలలు జైలు ఉంటుందని హెచ్చరించారు. రాజేష్ తల్లికి మూడు రోజుల్లో ఉద్యోగం, పెన్షన్, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, మూడు ఎకరాల భూమి ఆరు నెలల్లో ఇచ్చేందుకు కలెక్టర్ అంగీకరించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ, అడిషనల్ డీజీ చౌహాన్, కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్, ఎస్పీ నరసింహ,ఆర్డీవో సూర్యనారాయణ, డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి దయానందరాణి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోవిందు నరేష్ మాదిగ,ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు రాష్ట్రస్థాయి క్రీడలు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 తెలంగాణ పత్రిక:




ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు రాష్ట్రస్థాయి క్రీడలు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జెండా ఊపి బస్సు ప్రారంభం తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ (సమగ్ర శిక్ష) ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కొరకు రాష్ట్రస్థాయి ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో పాల్గొనుటకు జిల్లా విద్యాశాఖ తరఫున బయలుదేరిన విద్యార్థుల బస్సును సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు క్రీడల్లో తమ ప్రతిభను చాటుకుని రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. క్రీడలు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని తెలిపారు. ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తోందన్నారు. రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో పాల్గొనుటకు వివిధ మండలాల నుండి మొత్తం 26 మంది ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు, 7 మంది తల్లిదండ్రులు బయలుదేరారు. జిల్లా తరఫున పాల్గొంటున్న విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి జిల్లా గౌరవాన్ని నిలబెట్టాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ముద్దమల్ల రాజేందర్, జిల్లా సమీకృత విద్య కోఆర్డినేటర్, కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ శ్యామల రమేష్, జిల్లా విద్యాశాఖ అధికారులు, సిబ్బంది, మరియు ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్సుదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143